RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH


www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 219 ఆదివారం, డిసెంబర్ 21 2025, పేజీలు - 8 వెల : 3/-




## టీఎంసీ సంరక్షణలో చొరబాటుదార్లు

# విరుచుకుపడిన మోదీ



**కోల్‌కతా:** తృణమూల్ కాంగ్రెస్ సారథ్యంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చొరబాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ ప్రాపకం లభిస్తోందని విమర్శించారు. తహెర్‌పూర్‌లో శనివారంనాడు జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఫోనులో ప్రధాని మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుందని చెప్పారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆరోపించారు.'వాళ్లు బీజేపీని ఎంత గట్టిగానైనా వ్యతిరేకించనీయండి. కానీ పశ్చిమబెంగాల్ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారో నాకయితే అర్థం కావడం లేదు. మీరు మోదీని వ్యతిరేకించండి, కానీ ప్రజల సంతోషాన్ని అడ్డుకోకండి.కేంద్ర ప్రభుత్వం దేశ పౌరులతో భుజం భుజం కలిపి నడుస్తోందని తెలిపారు. జీఎస్టీ బెంగాల్‌తో సహా దేశవ్యాప్తంగా ప్రజలకు గొప్ప ఉపశమనం ఇచ్చిందని, దుర్గాపూజ, ఇతర పండుగల సమయంలో దేశవ్యాప్తంగా ప్రజల చాలా ప్రయోజనం పొందారన్నారు. బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ నుంచి రక్షణ లభిస్తోందని ఆరోపించారు. గంగానది బీహార్ మీదుగా బెంగాల్‌కు ప్రవహిస్తుందని, బీహార్ బెంగాల్‌కు మార్గం చూపిందని పేర్కొన్నారు. బెంగాల్‌ను జంగిల్ రాజ్ నుంచి విముక్తి చేయాలని పిలుపునిచ్చారు. తాను బెంగాల్ ప్రజలకు మనస్ఫూర్తిగా అంకితమయ్యానని, రాష్ట్రానికి నిధుల కొరత లేదన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా పెండింగ్‌లో ఉన్నాయన్న ఆయన.. బీజేపీని వ్యతిరేకించాలనుకుంటే టీఎంసీ వ్యతిరేకించవచ్చని, రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవడం అర్థరహితమన్నారు. ప్రజల హక్కులను కాలరాయకండి. వారి కలలను చెల్లాచెదురు చేసే పాపానికి ఒడికట్టకండి. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వమని పశ్చిమబెంగాల్ ప్రజలకు ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాను' అని మోదీ విజ్ఞప్తి చేశారు. కాగా, వాతావరణ ప్రతికూలత కారణంగా మోదీ హెలికాప్టర్ తహెర్‌పూర్‌లో దిగలేకపోయింది. దీంతో ఆయన కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వెళ్లిపోయారు. అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనపశ్చి మబెంగాల్‌లోని నదియా జిల్లా రణఘాట్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. వీటిలో రూ. 3,200 కోట్లతో నిర్మించనున్న రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు కోల్‌కతాను సిలిగురితో అనుసంధానిస్తూ సుమా రు రెండు గంటల ప్రయాణ సమయం ఆదా చేస్తాయని పీఎంఓ తెలిపింది. ఈ ప్రాజెక్టులతో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం కావడంతో పాటు పర్యాటకం కూడా పెరుగుతుందని పేర్కొంది.

## సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి

# కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్



**హైదరాబాద్, డిసెంబర్ 20:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. పసలేని, తెలివి తక్కువ వాళ్ళు బీఆర్ఎస్‌తో బీజేపీకి పొత్తు ఉందని మాట్లాడుతారని మండిపడ్డారు. ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ.. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అడిగితే తప్పేంటి ప్రశ్నించారు. గతంలో సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కూడా అడిగారని గుర్తుచేశారు. పసలేని వాళ్లు తమ మీద ఆరోపణలు చేస్తే జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.రాజకీయ విమర్శలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని హితవుపలికారు. ఆదాయం వ్యక్తిగత అవసరాల కోసం జీహెచ్ఎంసీలో మునిసిపాలిటీలు , కార్పొరేషన్ల విలీనం చేశారని.. దీనిపై మొదటి నుంచి బీజేపీ అభ్యంతరం చెబుతోందన్నారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచ్‌లను డబ్బు ఆశ , ఇతర అంశాలను సాకుగా చూపి కాంగ్రెస్‌లోకి రావాలని కోరు తున్నారని మండిపడ్డారు.గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఏం ఉండదన్నారు. గ్రామంలోని ప్రతి అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధానమని స్పష్టం చేశారు. బీజేపీలో గెలిచిన సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల మీద అవగాహన ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చోట

# అభివృద్ధి అనేది ఉండదు



**హైదరాబాద్ :** తమకు ఉన్న హక్కులు, నిధులు, విధుల గురించి కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు తెలుసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. రాజ్యాంగం ప్రకారం ఐదంచెల్లో ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులు సొంత ఆస్తులు, డబ్బులు కావని పేర్కొన్నారు. ఫైనాన్స్ కమిషన్ ద్వారా జనాభా ప్రాతిపదికన నిధులు ఇస్తారని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో ఫైనాన్స్ కమిషన్ ద్వారా రూపాయి వస్తే.. మరో రూపాయి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. గ్రామ పంచాయతీలకు పథకాలను ఆపే శక్తి ఎవరికీ లేదని స్పష్టం చేశారు.తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదని కేటీఆర్ విమర్శించారు. మాకే నిధులు ఇవ్వడం లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే డైరెక్ట్‌గా చెప్పిందని గుర్తుచేశారు. నిధులు ఇవ్వాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే వరల్డ్ బ్యాంకుకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చోట అభివృద్ధి అనేది ఉండదని అన్నారు. కేసీఆర్ హయాంలో డంపింగ్ యార్డ్‌లు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల 21 జాతీయ పంచాయతీ అవార్డులను తెలంగాణ సాధించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు గెలవడం సులభం.. కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలవడమే కష్టమని కేటీఆర్ తెలిపారు. ఈ రెండేళ్లు మనకు కష్టంగా ఉంటుందని కొత్తగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో అన్నారు.రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. షాపుల యూరియా ఇవ్వనోడు.. యాప్‌ల యూరియా ఇస్తాడంట అని ఎద్దేవా చేశారు. 2014 నాటికి తెలంగాణ అప్పు రూ. 72 వేల కోట్లుగా ఉందని తెలిపారు. 2023 నాటికి తెలంగాణ అప్పు రూ. మూడున్నర లక్షల కోట్లు అయ్యిందని అన్నారు. అంటే.. బీఆర్ఎస్ హయాంలో రూ. 2.80 లక్షల కోట్ల అప్పు చేశారని వివరించారు. అప్పు రూ. 2.80 లక్షల కోట్లే అని తెలిపారు. అదే రేవంత్ రెడ్డి అప్పు తెచ్చి ఏంచేసిండో చెప్పాలని డిమాండ్ చేశారు.త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ తెలిపారు. తాండూరులో ఉండే 36 వార్డుల్లో ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలని అన్నారు.

## భయపెడుతోన్న

# వాతావరణ శాఖ

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత కొనసాగుతోం ది. గత రెండ్రోజులతో పోల్చితే ఇవాళ చలి తీవ్రత మరింత ఎక్కువగా ఉంది. తెలంగా ణలో చాలాచోట్ల సింగిల్ డిజిట్ టెంపరేచర్స్ నమోదయ్యాయి. సాధారణం కంటే నాలుగైదు డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్ర తలు నమోదవుతున్నాయి. పటాన్‌చెరులో 7, ఆదిలాబాద్‌లో 7.2, మెదక్‌లో 8, రాజేంద్రనగర్‌లో 8.5, హనుమకొండలో 9.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి. అలాగే, హైదరాబాద్‌లో 10.8, నిజామాబాద్‌లో 11.6, హయత్‌నగర్‌లో 12, రామగుండంలో 12, దుండిగల్‌లో 12.2, ఖమ్మంలో 13.4 , నల్గొండలో 13.6, మహబూబ్‌నగర్‌లో 14.5, భద్రాచలంలో 15 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పొగమంచు కారణంగా ఇబ్బందులు పడుతున్నారు వాహనదారులు. రాబోయే రెండ్రోజుల్లో చలి తీవ్రత మరింత పెరగనుంది. హైదరాబాద్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు అలర్ట్ జారీచేసిన వాతావరణశాఖ.

## నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు

# హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 20:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ నాంపల్లి ప్రజాప్రతినిధుల స్పెషల్ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ , తిరుమలగిరి, మట్టంపల్లి పోలీస్ స్టేషన్లలో గతంలో నమోదైన కేసుల విచారణకు ఆయన హాజరు కావడం విశేషం.ఈ మూడు కేసులు ప్రధానంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు లేదా రాజకీయ కార్యక్రమాల సందర్భంలో నమోదయినవి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి.కోర్టులో జడ్జి ముందు రేవంత్ రెడ్డి ఎగ్జామినేషన్ (ప్రశ్నోత్తరాలు) ప్రక్రియ పూర్తి చేశారు. మూడు కేసుల్లోనూ ఈ దశ పూర్తయిన నేపథ్యంలో తదుపరి విచారణ లేదా తీర్పు కోసం కోర్టు తేదీ నిర్ణయించనుంది. సీఎం హాజరుతో కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.మీడియా, సామాన్యులను కోర్టు హాల్ సమీపంలోకి అనుమతించలేదు. కాంగ్రెస్ నేతలు ఈ కేసులను రాజకీయ కుట్రతో మోపినవని విమర్శిస్తున్నారు.

## స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని

# ముందుండి నడిపించేది వారే



**అనకాపల్లి, డిసెంబర్ 20:** జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా తాళ్ళపాలెంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం సమయంలో ప్రధాని తనకో బాధ్యతను అప్పగించినట్లు చెప్పారు. అన్ని రాష్ట్రాల సీఎంలతో సమగ్ర చర్చ జరిపి నిర్వహణ అప్పగించారన్నారు. ఏ కార్యక్రమం అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయాలు సాధించగలమని చెప్పుకొచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముందుండి నడిపించేది గ్రీన్ సోల్జర్లని.. వారికి అభివాదాలు తెలియజేశారు సీఎం.రీసైకిల్ ఏకానమి సృష్టించామని.. అందరి ఆరోగ్యం కోసం ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. సాలీడ్ వేస్ట్ నుంచి కంపోస్ట్ యూరియాగా మారుస్తున్నారని దీని వల్ల రైతులకు దిగుబడి పెరుగుతోందన్నారు. పారిశుద్ధ్య కార్మికులే నిజమైన సైనికులని చెప్పుకొచ్చారు. 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా చేస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 86 మెట్రిక్ టన్నుల చెత్త ఉంచి పోయిందని.. అక్టోబర్ 2 నాటికి ఆ చెత్త తొలగించామని తెలిపారు. ఫిబ్రవరి 15 నాటికి ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే ప్రక్రియ 100 శాతం పూర్తి చేస్తామని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో కిచెన్ గార్డెన్స్‌కు రూ. 5 లక్షలు సాయం అందిస్తామన్నారు. వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌తో రోజు వెయ్యి టన్నుల చెత్త సేకరించి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. అక్టోబర్ 2 తరవాత రాష్ట్రంలో సింగల్ యూస్ ప్లాస్టిక్ ఉండకూడదన్నారు. ఏ ఆఫీస్‌కు వెళ్లకుండా మొబైల్ ద్వారానే సేవలు పొందే అవకాశం తెస్తున్నామని చెప్పారు. నాది ఉడుంపట్టు.. వదిలి పెట్టేది లేదని తేల్చిచెప్పారు. స్వచ్ఛాంధ్రలో అనకాపల్లి 13 వ స్థానంలో ఉందన్న సీఎం.. ఇంకా మెరుగుపడాలని సూచించారు.

## తెలంగాణ ప్రజలు డబుల్ ఇంజిన్

# సర్కార్‌ను కోరుకుంటున్నారు



**హైదరాబాద్, డిసెంబర్ 20:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లపై కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన.. అవినీతి మయంగా, దరిద్రంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. తల నరికినా.. పైసా లేదని సీఎం రేవంత్ అంటున్నారని.. అందువల్లే ఇక్కడి ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లాగే డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకుంటున్నారని విమర్శించారు. ఈసారి ఎన్నికలు ఎప్పుడొచ్చినా అధికారం తమదేనని ఆశాభావం వ్యక్తం చేశారాయన.'ఈసారి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. తెలంగాణలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని పదేళ్ల నుంచి అంటున్నారు. ఈ రెండు పార్టీలు ఎప్పుడూ కలిసి పోటీ చేయలేదు. కానీ, కాంగ్రెస్ పార్టీతో కలిసి బీఆర్ఎస్ బరిలో దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే.. అవినీతికి పాల్పడిన కేసీఆర్‌ను జైలుకు పంపుతానన్న రేవంత్ రెడ్డి మాటలు ఏమైయ్యాయి? ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను జైలుకు పంపారా? కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో జైలుకు పంపారా? డ్రగ్స్ కేసులో జైలుకు పంపారా? ఫాం హౌస్ కేసులో జైలుకు పంపారా? కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తులు కాబట్టే కేసీఆర్ ఫ్యామిలిలో ఎవరినీ జైలుకు పంపలేదు' అని ఇరు పార్టీలపై ధ్వజమెత్తారు బండి సంజయ్.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఎన్నికలలో ఓడిన తర్వాత కేసీఆర్ ఎక్కడా కనబడలేదని.. అయితే ఫామ్ హౌజ్ లేదా యశోదా ఆసుపత్రిలో మాత్రమే కనిపిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఫామ్ హౌజ్ పాలను తెలంగాణ ప్రజలు కోరుకోవడం లేదన్న ఆయన.. పంచాయితీ ఎన్నికల్లో తమ పార్టీకి గతంలో 100 సీట్లు వస్తే.. ఇప్పుడు 600కు పైగా స్థానాలొచ్చాయన్నారు. లీకు వీరులు అన్ని పార్టీలోనూ ఉన్నారని ఈ సందర్భంగా కౌంటర్ వేశారు.

## బలహీనపర్చడం అంటే పేదల

# ప్రయోజనాలపై దాడి చేయడమే

- పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగింపు



**న్యూ ఢిల్లీ :** నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు. గత 11 ఏళ్లుగా గ్రామీణ పేదల వెన్నుముకగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం () పట్ల కేంద్ర వివక్ష చూపిందన్నారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగా ఆ పథకాన్ని బలహీనపర్చిందన్నారు. ఈ మేరకు సోనియా గాంధీ వీడియోను విడుదల చేశారు.ఎవరినీ సంప్రదించకుండానే ఈ పథకం స్వరూపాన్ని మార్చేశారని ఆరోపించారు. ఈ చర్య పేదల ప్రయోజనాలను విరుద్ధంగా ఉందన్నారు. ఈ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడమే కాకుండా, పథకం ఉనికినే ప్రశ్నార్థకం చేసిందని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచడం అంటే దేశవ్యాప్తంగా ఉన్న రైతులు, కూలీలు, భూమిలేని నిరుపేదల ప్రయోజనాలపై దాడి చేయడమేనని సోనియా గాంధీ స్పష్టం చేశారు.

# విటల్ రెడ్డి అనుచరుల ఆగడ్డలు రోజు రోజుకు మిత్తిమీరు తున్నాయి



**వస్తవ తెలంగాణ డైలీ న్యూస్ ఆల్వాల్ 21/.**కనాజిగూడ గ్రీన్ఫీల్డ్ సర్వే నెంబరు 373లి లో 750 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణదారులు కబ్జా చేయటానికి గత రెండు రోజులుగా ప్రయత్నం చేస్తున్నారు. ఇట్టి ప్రభుత్వం స్థలంలో కొన్ని సంవత్సరాలుగా చిరు వ్యాపారులు చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవనోపాది సాగిస్తున్నారు. నిన్న మధ్యాహ్నం దౌర్జన్యంగా వారిపై దురుసుగా మాట్లాడుతూ ఇట్టి స్థలాన్ని కాలి చేయాల్సిందిగా హెచ్చరించారు. ఈ 60 ఎకరాల భూమి (హై కోర్టు డబ్ల్యూ/పి నెంబర్–15895లి) సెక్షన్ – 22 ప్రకారం ప్రభుత్వ ఆధీనములో ఉంది కావున అక్రమంగా కబ్జా చేస్తున్న కబ్జాదారుల నుండి 750 ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని, వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఇల్లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతు అల్వాల్ డిప్యూటీ తహసీల్దార్ ప్రుధ్వి గారిని కలిసి వినతిపత్రాన్ని అందచేయటం జరిగింది .రావుల సతీష్, యెడ్ల రమేష్, రాజశేఖర్, వికాస్, పాల్గొన్నారు.

# 2 లక్షల 50 వేల రూపాయల LOC అందజేత



**వస్తవా తెలంగాణ డైలీ న్యూస్.21/.**కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని మోండా డివిజన్ శివాజీ నగర్ కు చెందిన శ్రీనివాస్ కుమారుడు రాజు అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పటల్ లో చేరి చికిత్స ఖర్చుల కోసం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ని సంప్రదించడంతో ఎమ్మెల్యే తన కార్యాలయం నుంచి ప్రభుత్వానికి ఏల్. ఓ. సీ. కోసం దరఖాస్తు చేయడం జరిగింది . ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 2,50,000/– రూపాయల ఏల్. ఓ. సి ని శనివారం పికెట్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి రాజు త్వరగా కోలుకుని ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు.పేద ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని, చికిత్స నిమిత్తం ఏ అవసరం వచ్చినా నిమ్స్ వైద్యులతో మాట్లాడుతానని బాధిత కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే అన్నారు.ఏల్.ఓ. సి. ని అంద జేసిన సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బల్వంత్ రెడ్డి, మారుతి గౌడ్ తదితరులు ఉన్నారు

# చేవెళ్ల ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలి

**- శంకర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి**



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం ప్రస్తుత ఎమ్మెల్యే కాలే యాదయ్య పై చేసిన తప్పుడు ఆరోపణలు మానుకోవాలి అని లేకుంటే చేవెళ్ల ప్రజలు తగిన బుద్ధి చెప్తారని శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఏఎంసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాలే యాదయ్య కు మున్సిపల్ నుంచి డిజల్, డ్రైవర్ కు జీతాలు ఇవ్వవలసిన కర్మ లేదని అన్నారు, ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామాలలో ఎపుడు ప్రజా సమస్యలు పరిష్కరించే ఎమ్మెల్యే కాలే యాదయ్య పై మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. చేసిన ఆరోపణలు రుజువు చేయాలనీ లేకుంటే చేవెళ్ల ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సర్తజ్, ప్రశాంత్, శ్రీహరి, సాత సంతోష్, మల్లేష్, నాయకులు ఎస్ శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 3 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి చెక్కు పంపిణీ**



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంలా ఉపయోగపడుతుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతి నగర్ డివిజన్ కి చెందిన గొల్లపల్లి శ్రీకాంత్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు శ్రీకాంత్ వైద్యానికి మూడు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ కు ఎల్ఓసి పత్రాలను అందజేశారు.

# వైమానిక దళ పరేడ్ ను వీక్షించిన గీతం విద్యార్థులు

**పటాన్చెరు,** భారత వైమానిక దళ అధికారుల ప్రతిష్టాత్మక గ్రాడ్యుయేషన్ వేడుకను వీక్షించే అరుదైన అవకాశం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులకు కలిగింది. భారత వాయుసేన – గీతం మధ్య ఉన్న అవగాహన ఒప్పందం మేరకు, దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీని గీతం విద్యార్థులు సందర్శించారు. ఈ పర్యటనను ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ సమన్వయం చేశారు.గీతం హైదరాబాదు నుంచి 35 మంది విద్యార్థులు, ఐదుగురు అధ్యాపకులతో కూడిన ప్రతినిధి బృందం అధికారిక గ్రాడ్యుయేషన్ పరేడ్ కు హాజరయ్యారు. ఆ తరువాత నిర్వహించిన అద్భుతమైన ఎయిర్ షోను ఆస్వాదించారు. భారత వైమానిక దళం యొక్క క్రమశిక్షణ, ఖచ్చితత్వం, వృత్తి నైపుణ్యం, అధునాతన సాంకేతిక సామర్థ్యాల గురించి విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన ప్రత్యక్ష అనుభవాన్ని



పొందారు. దీనిని విద్యార్థులకు జీవితకాల అనుభవంగా ప్రొఫెసర్ పర్వేకర్ అభివర్ణించారు. వేడుకలో విద్యార్థుల ఉత్సాహం, గర్వభావాన్ని చూడడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. యువ మనస్సులను తీర్చిదిద్దడంలో ఇటువంటి సంస్థాగత సహకారాల విలువను ఇది పునరుద్ఘాటించిందని ఆమె అభిప్రాయపడ్డారు. అనుభవపూర్వక అభ్యాస అవకాశాలను అందించడంలో, ప్రముఖ జాతీయ రక్షణ సంస్థలతో దాని అనుబంధాన్ని బలోపేతం చేయడంలో గీతం యొక్క నిబద్ధతకు ఈ సందర్శన నిదర్శనంగా నిలుస్తుంది.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేద ప్రజల నోటికాడ ముద్దను లాగేయడమే బి జే పి ప్రభుత్వ అంతిమ లక్ష్యం

**- ఎమ్మెల్యే శ్రీగణేష్**

**వాస్తవ తెలంగాణ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (యంజీ నరేగా) పథకాన్ని రద్దు చేసి వీబీ – జీ – రామ్ – జీ పేరుతో బిల్లును లోక్ సభ లో మందబలం ఉందనే ఉద్దేశంతో బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదింప చేసుకున్న తీరుకు,ఈ పథకంలో గాంధీజీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ టిపిసిసి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ఎమ్ జి రోడ్ లోని గాంధీజీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు .ఈ ధర్నాలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ధర్నా ను ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీగణేష్ మీడియాతో మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేద ప్రజల నోటికాడ ముద్దను లాగేయడమే బి జే పి ప్రభుత్వ అంతిమ లక్ష్యం ఈ బిల్లు కేవలం పేరు మార్పు కోసం చేసింది కాదు బి జే పి ప్రభుత్వం దేవుళ్ళ పేరుతో పథకాలు తీసుకొస్తూ,చేసేవి మాత్రం దెయ్యాల పనులు




బి జే పి ప్రభుత్వం పథకాలలో గాంధీ, నెహ్రూ ల పేర్లు మార్చగలరేమో గానీ, ప్రజల హృదయాల్లో నుంచి వారిని వేరు చేయలేరు ఈ కొత్త చట్టం ద్వారా రాష్ట్రాల, స్థానిక సంస్థల హక్కులను హరించడమే బి జే పి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం గతంలో కేంద్రం 90% ,రాష్ట్రాలు 10% నిధులు భరిస్తే ఈ కొత్త చట్టం ప్రకారం రాష్ట్రాలు 40% భరించాల్సి వస్తుంది తక్షణమే ఈ బిల్లును వెనక్కి తీసుకుని పాత పథకాన్ని, మహాత్మా గాంధీ గారి పేరుతోనే కొనసాగించాలి ఈ ధర్నా కార్యక్రమంలో టిపిసి సి అధ్యక్షుల వారితో పాటు గౌరవ మంత్రులు, సహచర ఎమ్మెల్యే లు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయ కులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# శేరిగూడ గ్రామపంచాయతీ ఎన్నికల వివాదంపై మండల కార్యాలయం ఎదుట నిరసన.

**- ఎంపీడీవో వెంకయ్య గౌడ్ సస్పెన్షన్‌కు డిమాండ్**

**- "న్యాయం జరిగే వరకు పోరాటం" అంటూ గ్రామ ప్రజల నినాదాలు**

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**

శంకర్ పల్లి మండల పరిధిలోని శేరిగూడ గ్రామంలో గత రెండు మూడు రోజులుగా కొనసాగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల వివాదంపై శనివారం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో శంకర్ పల్లి మండల ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు దొరల పాలన వద్దు, ఎంపీడీవో వెంకయ్య గౌడ్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి అంటూ నినాదాలు చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో అన్యాయాలు జరిగాయని, అధికారుల తీరు పక్షపాతంగా ఉందని ఆరోపించారు. ఎన్నికల పనుల నిమిత్తం వచ్చిన అనిత వద్ద సరైన ఉత్తర్వుల ప్రతులు లేవని, ఆర్డర్ కాపీ చూపలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని నిరసనకారులు స్పష్టం చేశారు.



# బస్తీ బాటతో మల్లాపూర్ లో మంచి నీటి సమస్య పరిష్కారానికి కృషి : నెమలి అనిల్ కుమార్







**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మల్లాపూర్ లో"బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న మంచి నీటి సమస్య పరిష్కారం కోసం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మల్లాపూర్ జలమండలి అధికారి ఏ. ఈ సిరాజ్ తో కలిసి కె. ఎల్ రెడ్డి నగర్ కాలనీ,భవాని నగర్ కాలనీ,హెచ్ సీ ఎల్ కాలనీలలో పర్యటించడం జరిగింది.నీటి సమస్య పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకొని అతి త్వరలో పరిష్కరించే విధంగా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేయాలనీ ఈ సందర్భంగా ఏ. ఈ ని నెమలి అనిల్ కుమార్ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్ ,సంయుక్త కార్యదర్శి వుండం శ్రీనివాస్ ,కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,లైన్ మెన్లు,తదితరులు పాల్గొన్నారు.

# గీతా స్కూల్ లో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన




తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :చిట్టి చేతులు సృష్టించిన సృజన చిత్రాలుఆ మెదళ్లలోంచి వెలువడ్డ అద్భుత ఆవిష్కారాలు.తడబడు మాటలలో గురితప్పని విషయాలు. .ఎర్రకోట కుతుబ్ మినార్..ఇండియా గేట్..లాంటి భారత సాంస్కృతిక వారసత్వ చిహ్నాలతో పాటుఅభయారణ్యాలను సృష్టించి.. అవి నివసించే ప్రదేశాలని చూపిస్తూ...తెలుగు సొబగులను ప్రదర్శించిజాతీయ భాషకు పీఠం వేసి...ఆంగ్లానికి అర్థం చెప్పి.. లెక్కల చిట్కాలతో తమ ప్రతిభను చూపుతూ.. అతిథులకు వివరిస్తూ మురిసిపోయిన చిన్నారుల ఆనందానికి తూప్రాన్ గీతా స్కూల్ వేదికయ్యింది.ఒకటవ మరియు రెండవ తరగతి విద్యార్థులకు సంబంధించిన లెడ్ కాన్ఫరెన్స్ గీతా స్కూల్ అటల్ టింకరింగ్ లాబ్ లో కనువిందు చేసింది.విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను వచ్చిన అతిథులకు తెలియజేశారు. విద్యార్థుల కు చదువుతో పాటు బాహ్యేతర అంశాలను నేర్పించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి. ఉష , డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త, భరత్, మౌనిక, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంచిర్యాల లో వెలిసిన మరో శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గా మాతా

**- తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల జిల్లా, హాజీపూర్ మండలంలో ముల్కల్ల గ్రామంలో ని గోదావరి నదీ తీరంలో నాడే వెంకట్ స్థలములో శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గా మాతా వెలిసినది.**



**మహారాష్ట్ర**లో నాసిఖూ లో పుట్టి బంగాళాఖాతం లో కలుస్తుంది. గోదావరి పరీక్రమనకు దాదాపు 600 మంది సాధువులు, అఘోరి లు వివిధ రాష్ట్రాల నుండి మంచిర్యాల కు వచ్చారని తెలిసి , తేదీ 10-12-2025.రోజున మాకు గురువు ఐన రాజేంద్ర దాస్ మహారాజ్ ను కలువాలని , మా ముల్కల్ల గ్రామ పురోహితుడు ఏరోజు-పవన్ శాస్త్రి, గ్రామ పెద్దలు కలిసి మంచిర్యాల కు వెళ్లగా, రాజేంద్ర దాస్ మహారాజు గారు మాట్లాడుతూ మేము ముల్కల్ల కు వస్తున్నాము ఉత్తర వాహిని గోదావరి కి హారతి ఇవ్వాలి అని చెప్పగానే ఇట్టి కార్యక్రమమునకు ఏర్పాట్లు చేసితిమి అనంతరం మహారాజు గారు దాదాపు 20 మంది పైగా సాధువులు, అఘో రీ లు వచ్చి గోదావరి కి హారతి ఇచ్చారు, వీరు వెళ్లే దారిలో వారికి ఒకరక మైన వైబ్రేషన్స్ వచ్చాయని అందులో ఒక్క అఘోరి వచ్చి ఇక్కడ ఏదో మాహాత్మ్యం ఉన్నది ఈ ప్రాంతంలో శక్తి ఉన్నది అని చెప్పి స్థలం కూడా చూపించాడు. తేది 15-12-2025. ఏకాదశి ఉదయం 11-00 గంటల ప్రాంతంలో, స్థలం యజమాని వెంకటి,పురోహితులు పవన్ శర్మ, స్థానికులు, గ్రామ పెద్దలు, మీడియా సమక్షంలోనే, జేసీబీ తో దాదాపు 9 ఫీట్ల లోపల, అఘోరి చెప్పినట్లుగా మాకు శ్రీశ్రీశ్రీవిజయ దుర్గా దేవి ప్రత్యేక్షము అయినది . అక్కడే అభిషేకం గావించి పీఠం, విగ్రహ ప్రతిష్ఠ చేయటం జరిగింది. శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గా దేవి గా నామకరణం కూడా చేశామన్నారు. అనగా 21/12/2025. చెండి యాగం కూడా చేయడం జరుగుతుందని తెలియజేశారు

# పేదింట పెళ్లికి ఆర్థిక భరోసా కళ్యాణ లక్ష్మీ పథకం

**- మేడ్చల్%-%మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు..వజ్రేష్ యాదవ్.**




కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా కీసర, గట్కేసర్ మండలం లోని వివిధ లబ్ధి దారులకు సభ సమావేశం లో కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యేమాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుదీర్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి మరియు జిల్లా నాయకులు, పాల్గొన్నారు.వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ లాంటి పథకాలు పేదింట పెళ్లికి ఆర్థిక భరోసా కల్పిస్తుంది అని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ప్రతి పేదింటి ఆడపిల్లకు ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించటం పట్ల లబ్ధి దారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమం లో నాగారం జి హెచ్ ఎం సి సర్కిల్ కి చెందిన లబ్ధి దారులుకు కళ్యాణ లక్ష్మీ పథకం చెక్ ను అందించారు. ఈ కార్యక్రమం లో నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్, మాజీ కౌన్సిలర్ పంగా హరి బాబు, కాంగ్రెస్ నాయకులు చిన్నం రాజు సతీష్ గౌడ్,గణపురం కొండల్ రెడ్డి,కిస్టాన్నగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో అయ్యప్ప పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి.





కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మల్లాపూర్ డివిజన్ కే. ఎల్.రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్లో అరుణోదయ కలసాంస్కృతిక వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 16వ అయ్యప్ప పడి పూజా మహోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.,ఈ కార్యక్రమంలో అరుణోదయ కళా సంస్కారిక వేదిక అధ్యక్షులు సి.రాధాకృష్ణన్ ,కార్యదర్శి సునీష్ జాకోబ్ ,కోశాధికారి ఎం.బిజూ కుమార్ ,మాణి వెంకట్ , కె ఎల్ రెడ్డి నగర్ అసోసియేషన్ సభ్యులు,సీనియర్ నాయకులు వి ఎస్.ప్రకాష్ రెడ్డి,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్, ఎస్ వి. కిట్టు,దంతూరి రాజు గౌడ్,నెమలికొండ సునీల్ రెడ్డి,కోయగూర బాలరాజ్,శ్రీనివాస్, కె.రాజేష్,రుపేందర్ రెడ్డి, కె.సురేష్, ఎం.జయంత్ గౌడ్,వంగవీటి ప్రిన్కు,వినీష్ యాదవ్, స్థానికులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు కాలనీ ల అభివృద్ధి కి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కృషి

**- పనులు పర్యవేక్షించినా మహేష్ గౌడ్**



కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సూచన మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కుషాయిగూడ లో జరుగుతున్న రోడ్డు పనులను మహేష్ గౌడ్ పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నాడు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ , చల్ల వెంకటేష్ జనార్ధన్,వీరేందర్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృధి ధ్యేయంగా పని చేయాలి

**- నూతన సర్పంచులకు ఎంపీ సూచన**




మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని నూతన సర్పంచులకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచనలు చేశారు.శనివారం నాడు జీడిపల్లి, ముప్పిరెడ్డిపల్లి గ్రామాల నూతన సర్పంచులు నర్సుగారి కృష్ణ, కందల రాజనర్సింహ వార్డు సభ్యులు సాదు సత్యనారాయణ ఎంపీ రఘునందన్ రావు ను తన స్వగృహం లో కలిశారు.ఈ సందర్భంగా ఆయన వాళ్ళకి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి గ్రామ అభివృధి కృషి చేయాలని కోరారు.కేంద్రం నుండి గ్రామాలకు వచ్చే నిధులను వినియోగాం చేసుకోవాలని తెలిపారు.రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ మాజీ ఉపాధ్యక్షుడు బిజెపి సీనియర్ జిల్లా నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్,మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,ఉపాధ్యక్షుడు సాదు సత్యనారాయణ కూచారం మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి,సాదు సాయిబాబా బారి ఎత్తున రెండు గ్రామాల యువకుకు పాల్గొన్నారు.

# శభారిమళ కు బైలు దేరిన అయ్యప్ప స్వాములు



వస్తవా తెలంగాణ కంటోన్మెంట్ డైలీ న్యూస్ 21/.నలభై ఒకరోజు కొటర దీక్ష భక్తి శ్రద్ధ లతో చేసి ఈరోజు పదకొండు మంది స్వామిలు సెంతిల్ గురుస్వామి. ఆధ్వర్యంలోకంటోన్మెంట్ సెంటర్ బ్యాటరీ లో గల అయ్యప్ప స్వామి ఆలయం నుండి బైలు తెరరు.

## కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో 29వ ఉచిత శిక్షణా కార్యక్రమం





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...కుత్బుల్లాపూర్, జీడిమెట్ల:** కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో 29వ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో విజయవంతంగా నిర్వహించారు. పరిశ్రమల్లో భద్రతా విధానాల బలోపేతం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, ల్యాబొరేటరీ భద్రతా ప్రమాణాలు, ఇండస్ట్రియల్ గ్యాస్ టెస్టింగ్, ఫైర్ సేఫ్టీ, అలాగే ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లపై ఈ కార్యక్రమంలో నిపుణులు విస్తృతంగా అవగాహన కల్పించారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లను దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలను వ్యవస్థబద్ధంగా మరియు ముందస్తుగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ బోర్డు మెంబర్ శ్రీ అశోక్ పొడిశెట్టి పాల్గొని, భద్రతను కేవలం నిబంధనల పరిమితికి కాకుండా సంస్థ సంస్కృతిలో భాగంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల భద్రత, సంస్థ ఆస్తుల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణకు మేనేజ్‌మెంట్ నాయకత్వం మరియు ఉద్యోగుల చురుకైన భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ జనరల్ సెక్రటరీ శ్రీ ఎ. సూర్య ప్రకాశ్తో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీ హరి బుక్క, శ్రీ జి. జగదీశ్వరరావు, శ్రీ ఈ. తిరుపతి హాజరై పరిశ్రమలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన ఈహెచ్ఎస్ సమస్యలపై చర్చల్లో పాల్గొన్నారు. వారి పాల్గొనడం సాంకేతిక చర్చలకు మరియు పరస్పర అభిప్రాయాల మార్పిడికి మరింత విలువను చేకూర్చింది. అదేవిధంగా రీసస్టైనబిలిటీ లిమిటెడ్ సంస్థకు చెందిన వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ ఆపరేషన్స్) శ్రీ ఆర్.కె.వి. నటరాజ్, బేసిక్ ఎలిమెంట్స్ సంస్థ డైరెక్టర్ శ్రీ ప్రసాద్ నిస్టాలాతో పాటు వారి సంస్థల అంశ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని, పరిశ్రమల అనుభవాల ఆధారంగా ప్రాయోగిక అంశాలను వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో 80కి పైగా కంపెనీలకు చెందిన ఈహెచ్ఎస్ మరియు పర్యావరణ నిపుణులు, ల్యాబొరేటరీ సిబ్బంది, సీనియర్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, అలాగే ఎస్ సి ఎం మరియు హెచ్ ఆర్ విభాగాల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు, పర్యావరణం మరియు సంస్థల ఆస్తుల రక్షణలో సమూహ బాధ్యత అత్యంత కీలకమని బలమైన సందేశంతో కార్యక్రమం ముగిసింది. పరిశ్రమల్లో ఈహెచ్ఎస్ ఉత్తమతను ప్రోత్సహించే విశ్వసనీయమైన, నమ్మదగిన మరియు ప్రభావవంతమైన వేదికగా కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ తన పాత్రను మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ అధ్యక్షులు తపస్ సహా మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలుగా సి ఈ పి ప్రయాణం విజయవంతంగా కొనసాగడానికి సహకరించిన పరిశ్రమలు, ఫ్యాకల్టీలు మరియు అంశ నిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, సి ఈ పి లక్ష్యాలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారం అవసరమని అన్నారు.

## రాంగ్ రూట్‌లో వెళ్తున్నారా - అయితే మీ బండి సీజ్ చేస్తారు జాగ్రత్త

ప్రస్తుతం బయట కాలుపెడితే క్షేమంగా ఇంటికి చేరుకోవడం అనుమానంగా మారింది. వాహనదారులు అడ్డగోలుగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ అమాయకులైన ఎదుటి వారి ప్రాణాలు తీస్తున్నారు. తమ ప్రాణాలు కూడా తీసుకుంటున్నారు. దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టిన తెలంగాణ పోలీసుశాఖ ట్రాఫిక్ నిబంధనలు పటిష్ఠంగా అమలు చేయగలిగితే చాలా వరకు ప్రమాదాలు నివారించవచ్చని భావిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు ఎరైవ్..ఎలైవ్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టగా, రాబోయే రోజుల్లో దీన్ని మరింత ఉధృతం చేయనుంది. తర్వాత నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడేవారి విషయంలో మరింత కఠినంగా వ్యవహరించనుంది.రాష్ట్రంలో నిత్యం సగటున జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు 74మరణిస్తున్న వారు 20 మందినమోదవుతున్న ట్రాఫిక్ ఉల్లంఘనల సంఖ్య 72 వేలు
ఈ అంకెలు చూస్తే చాలు రాష్ట్రంలో రహదారులపై పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.
హైవేలపై ఎదురుగా వస్తే వాహనాలు స్వాధీనం : ఏ రోడ్డు మీద చూసినా అడ్డగోలుగా వాహనాలను నడిపేవారు అనేక మంది మనకు కనిపిస్తుంటారు. సిగ్నల్ పడినా పట్టించుకోకపోవడం, అడ్డూ అదుపూలేని వేగం వంటివి వారికి మామూలు విషయాలుగా మారాయి. చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రాణం తీస్తుందని ఎవరు కూడా అంతగా పట్టించుకోవడంలేదు. గత ఏడాది సగటున రోజుకు రాష్ట్రంలో ట్రాఫిక్ ఉల్లంఘనలు 52 వేలు నమోదైతే ఈ ఏడాది 70 వేలకు పెరగడం ఆందోళన కలిగిస్తోంది.మద్యం తాగి నడిపితే కఠిన చర్యలు : పటిష్ఠ పర్యవేక్షణతోనే ఉల్లంఘనలు తద్వారా ప్రమాదాలు తగ్గించవచ్చని నిర్ణయించిన ఉన్నతాధికారులు అతివేగంగా వాహనాలు నడుపుతున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించనున్నారు. హైవేలపై రాంగ్‌రూట్లో ఎదురుగా వచ్చే వాహనాలను స్వాధీనం చేసుకునే అవకాశాలను సైతం పరిశీలిస్తున్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోనున్నారు. మరోవైపు ప్రమాద బాధిత కుటుంబాలతో మాట్లాడించడం ద్వారా వారు అనుభవిస్తున్న క్షోభ మరెవరికీ రాకూడదన్న సందేశాన్ని వాహనదారులకు ఇవ్వాలనుకుంటున్నారు.
మన ఇంట్లో వాళ్లకు ముందుగా చెప్పాలి : ప్రస్తుత రోజుల్లో రోడ్డుపై నడవాలంటే చాలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి. రోడ్డుపై బైక్? మీద అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ వెళ్లి రాంగ్? రూట్?లో వచ్చిన వారు ఢీకొట్టి తీవ్రగాయాలు, ప్రాణాలు కోల్పోతుండడం వంటి వార్తలు ఎన్నో కనిపిస్తున్నాయి. నిత్యం రోడ్డు ప్రమాదంలో ఎవరో ఒకరు మరణించారనే వార్త మన చెవుల్లో నానుతునే ఉంటుంది. కొన్నిసార్లు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లాలన్నా ప్రాణాలకు ఎలాంటి గ్యారంటీ ఉంటడం లేదు. ఇవన్నీ పోవాలంటే ట్రాఫిక్? నిబంధనలే మనకు శ్రీరామరక్ష. ఈ నిబంధనలను మనం పాటించడంతో పాటు మన ఇంట్లో వాళ్లకూ కచ్చితంగా పాటించాలని, లేకుంటే ఖర్చయిపోతామని అర్థమయ్యేటట్లు గట్టిగా వివరించాలి.
ఓవర్? టేక్‌ట్రాఫిక్? పోలీసులు ట్రాఫిక్? నిబంధనలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా పెద్ద ఎత్తున చలాన్లు రావడం ఆందోళన కలిగిస్తోంది. వాహనదారులు ఇప్పటికైనా ట్రాఫిక్? రూల్స్?పై అవగాహన తెచ్చుకోవాలని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. మన పొరుగు దేశం శ్రీలంకలోని ప్రతి పట్టణంలో ట్రాఫిక్?పై ప్రజలకు ఎంతో అవగాహన ఉంది. నిబంధనలను తప్పకుండా పాటిస్తూ, జీబ్రా లైన్ల వద్దే రోడ్లు దాటుతారు. అత్యవసర సమయంలో వేరే చోట రోడ్లు దాటాల్సి వస్తే వాహనాలను అక్కడికక్కడే ఆపేస్తారు.

# యువత స్వయం ఉపాధితో ముందడుగు వేయాలి

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**







**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** యువత స్వయం ఉపాధితో ముందడుగు వేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో సాయి యాదవ్, అజయ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఫిట్ ఫ్యూరీ జిమ్ సెంటర్ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నేటితరం ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో ముందడుగు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, నాయకులు మమ్మద్ హుస్సేన్, మంద భాస్కర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, సదానంద రెడ్డి, ఆకుల సత్యనారాయణ, మొగులయ్య, వాసు దేవ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, తుపాకుల రాజు, శేఖర్ గౌడ్, లక్ష్మణ్, మోహన్,శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, మల్లేష్, సాయి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యరధి విద్యాసంస్థల్లో ఘనంగా ఇంటర్మీడియట్ ఫ్రెషర్స్ పార్టీ గెట్ టుగెదర్

**- నీట్, ఐఐటీ సీట్లకు నగదు ప్రోత్సాహకాలు విద్యార్థుల**

**- వ్యక్తిత్వ వికాసమే లక్ష్యం: చైర్మన్ నెవలి వెంకట్ రెడ్డి**









**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** భాగ్యరధి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ ఫ్రెషర్స్ పార్టీ %ః% గెట్ టుగెదర్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు, మేనేజ్‌మెంట్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్రెషర్స్‌ను ఉద్దేశించి మాట్లాడిన మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, ఇంటర్మీడియట్ విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశ అని, ఈ రెండు సంవత్సరాలు వారి భవిష్యత్తుకు పునాది వేసే కాలమని తెలిపారు. విద్య అంటే కేవలం మార్కులు మాత్రమే కాదని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నైతిక విలువలే నిజమైన విద్య అని పేర్కొన్నారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసానికి భాగ్యరధి విద్యాసంస్థలు సమాన ప్రాధాన్యం ఇస్తున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యరధి విద్యాసంస్థల చైర్మన్ నెవలి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రకటించారు. నీట్ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు రూ.50,000/- నగదు బహుమతి, అలాగే ఐఐటీ , ఎన్ఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీటు సాధించిన విద్యార్థులకు రూ.25,000/- నగదు ప్రోత్సాహకం అందజేస్తామని తెలిపారు. ఈ నిర్ణయం విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు. సీనియర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జూనియర్స్‌కు ఆదర్శంగా నిలవాలని, తమ ప్రవర్తన, క్రమశిక్షణ, విజయాల ద్వారా వారికి మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. జూనియర్స్‌కు స్నేహితులుగా, ప్రేరణగా నిలవాలని కోరారు. ఈ గెట్ టుగెదర్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు ఒక కుటుంబంలా కలిసి సంతోషాన్ని పంచుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీఐ మల్లేష్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు మంచి విలువలు, సామాజిక బాధ్యత అలవర్చుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి లక్ష్యంపై దృష్టి పెట్టాలని సూచించారు.బీజేపీ నాయకులు ఆకుల సతీష్ మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, లక్ష్య నిర్ధారణ అలవాటు చేసుకోవాలని, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే నిరంతర కృషి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల సతీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శౌంటి రెడ్డి పున్నా రెడ్డి, సీనియర్ పాత్రికేయులు రంగు వెంకట్, కల్కి మూర్తి, నాగబాబు, దుర్గారావు, లక్ష్మీ శ్రీనివాస్ యాసర్ల పాల్గొని విద్యార్థులకు విలువైన సందేశాలు అందించారు. భాగ్యరధి విద్యాసంస్థల డైరెక్టర్లు గంధం రమేష్ బాబు, కూచిపూడి రామకృష్ణ, నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల విజయంలో మేనేజ్‌మెంట్ ఎప్పుడూ భాగస్వామిగా ఉంటుందని, ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థిని ప్రోత్సహించడమే భాగ్యరధి సంస్థల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు భాగ్యరధి విద్యాసంస్థల మేనేజ్‌మెంట్ అభినందనలు తెలిపింది. కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా, ఉత్సాహభరితంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు. చివరగా విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు కావాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమం ముగిసింది.

# ఎంపీ ని కలిసిన కుచారం ఉప సర్పంచ్ ఆంజనేయులు

**- గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేయాలి**

**- నూతన సర్పంచులకు ఎంపీ సూచన**





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్** : గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని నూతన సర్పంచులకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచనలు చేశారు. శనివారం నాడు జీడ్డిపల్లి, ముప్పిరెడ్డిపల్లి గ్రామాల నూతన సర్పంచులు నర్సుగారి కృష్ణ, కందల రాజనర్సింహ వార్డు సభ్యులు సాదు సత్యనారాయణ ఎంపీ రఘునందన్ రావు ను తన స్వగృహం లో కలిశారు. ఈ సందర్భంగా ఆయన వాళ్ళకి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి గ్రామ అభివృధి కృషి చేయాలని కోరారు. కేంద్రం నుండి గ్రామాలకు వచ్చే నిధులను వినియోగాం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ మాజీ ఉపాధ్యక్షుడు బిజెపి సీనియర్ జిల్లా నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్,మండల అధ్యక్షడు వెంకటేష్ గౌడ్,ఉపాధ్య క్షుడు సాదు సత్యనారాయణ కూచారం మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి,సాదుసాయిబాబ బారి ఎత్తున రెండు గ్రామాల పాల్గొన్నారు.

# కొత్త సిట్ విచారణ కీలకఅంశాలపై ఫోకస్



**హైదరాబాద్, డిసెంబరు20 :** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ మరింత వేగం పుంజుకుంది. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు (శనివారం) నుంచి కీలక విచారణను ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ప్రభాకర్ రావును పోలీసులు మళ్లీ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. జూబ్లీహిల్స్ పీఎస్‌లో ప్రస్తుతం ప్రభాకర్ రావును సిట్ అధికారులు తీవ్రంగా విచారిస్తున్నారు. ఈ కేసును సమగ్రంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సిట్‌ను నియమించగా.. ఆ బృందంతో నిన్న (శుక్రవారం) హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసు పురోగతి, విచారణ విధానం, సాంకేతిక అంశాలు, ఆధారాల సేకరణ వంటి పలు కీలక విషయాలపై సిట్ అధికారులకు సీపీ స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. ఈ సూచనల మేరకు శనివారం ఉదయం నుంచే పలువురు సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విచారణ ప్రారంభించారు. అధికారులు ఈ వారం రోజుల పాటు ప్రభాకర్ రావును నిరంతరంగా ప్రశ్నించనున్నారు. సిట్ విచారణను సమర్థవంతంగా నిర్వహించేందుకు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక రూమ్‌ను కేటాయి ంచారు. అక్కడే కస్టోడియల్ విచారణ జరగనుంది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీలో ఉంచి విచారించేందుకు కోర్టు అనుమతి లభించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన ఇతర నిందితులను కూడా సిట్ అధికారులు పిలిపించి, ప్రభాకర్ రావు ఎదుటే ప్రశ్నిస్తున్నారు. గతంలో వారు ఇచ్చిన స్టేట్‌మెం ట్లు, సాంకేతిక ఆధారాలు, డేటా విశ్లేషణ ఆధారం గా ప్రభాకర్ రావును సమగ్రంగా విచారిస్తు న్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా భావిస్తున్న ప్రణీత్ రావుతో కలిపి కూడా ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాష ణలు, ఆదేశాలు, అమలైన విధానం, రాజకీయ నేతలు, ఇతరుల ఫోన్ల ట్యాపింగ్ అంశాలపై స్పష్టత కోసం అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ వారం రోజుల విచారణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన కొత్త ఆధారాలు, మరికొందరి పాత్రపై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# సహచరుడి మృతి పాడె మోసిన పొంగులేటి కన్నీటి వదనంతో



రాజకీయాలు అంటే నిత్యం విమర్శలు చేసుకోవడం, ఆరోపణలు అని మాత్రమే అనుకుంటారు చాలా మంది. పార్టీలు, సిద్ధాంతాల పరంగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే నేతలు.. వ్యక్తిగతంగా మాత్రం అందరితో కలివిడిగా ఉంటూ సత్సంబంధాలు కొనసాగిస్తారు. రాజకీయాలకు అతీతంగా అందరితో స్నేహ సంబంధాలను నెరిపే నాయకులు ఎందరో ఉన్నారు. వ్యక్తిగతంగా నిర్వహించుకునే కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేస్తుంటారు. అలాగే కష్టం వస్తే కదిలి వస్తారు. సహచరులు ఎవరైనా మరణిస్తే పదవి, హోదాలను పక్కన పెట్టి మరీ వస్తారు. తాజాగా ఇదే సీన్ కనిపించింది. అనుచరుడి అంత్యక్రియల్లో పాడె మోశారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి చనిపోయారు. రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఆయన తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూశారు. ఆయన మృతితో నియోజకవర్గంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. యడవల్లి మృతి గురించి తెలుసుకున్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన నివాసానికి తరలి వచ్చారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ.. తన వెన్నంటి నడిచిన యడవల్లి మరణం తనను తీవ్రంగా కలచివేసింది అన్నారు. అనుచరుడి అకాల మరణంతో కన్నీటి పర్యంతమైన పొంగులేటి.. తన హోదాని పక్కన పెట్టి మరీ.. రామిరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన పాడె మోశారు. ఈ దృశ్యం ప్రతి ఒక్కరిని కదిలించింది. యడవల్లి రామిరెడ్డి అంత్యక్రియలు శనివారం నాడు పాలేరులో నిర్వహించారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్‌ను పక్కన పెట్టి మరీ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. రామిరెడ్డికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి పొంగులేటి స్వయంగా పాడె మోశారు. సాధారణ కార్యకర్తలు, ఇతర నాయకులతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచి రామిరెడ్డిపై తనకు ఉన్న అపారమైన గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఒక రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా, తన అనుచరుడి కోసం పొంగులేటి.. ఆ హోదాను పక్కకు పెట్టి మరీ పాడె పట్టి.. కడసారి వీడ్కోలు పలకడాన్ని చూసి స్థానికులు భావోద్వేగానికి గురయ్యారు. సీనియర్ నాయకుడు రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామంలో తీవ్ర విషాదం నిండుకుంది. ఆయనను కడసారి చూసేందుకు.. భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పార్టీ ఎంతో నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది అన్నారు. తన రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# వారంతా ఒకవైపు బీఆర్ఎస్ మరోవైపు

**హాలియా, డిసెంబర్ 20 :** కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులు, ఎన్నికల అధికారులు ఒకవైపు.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరోవైపు అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులు లేకుండా బైట తిరిగే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల కంటే పోలీసులు, ఎస్ఐలు ఎక్కువ పనిచేస్తున్నట్లు విమర్శించారు. శనివారం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియాలోని లక్ష్మీ గార్డెన్‌లో బీఆర్ఎస్ బలపరచగా ఎన్నికైన 60 మంది నూతన సర్పంచులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమానికి జగదీశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేసీఆర్ కారు గుర్తు వస్తదని.. అది అందరిని తొక్కుకుంటా పోతదన్నారు. ఈ రెండేళ్లలో నియోజకవర్గానికి ఏమీ పని చేశారో జానారెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఓట్లా నాడే రాజకీయాలు తర్వాత గ్రామాలు అన్ని తమవే అని భావించి ఆ విధంగానే పరిపాలించినట్లు తెలిపారు. ఇప్పుడు ప్రలోభాలకు పాల్పడుతున్నట్లు దుయ్యబట్టారు. ఇచ్చిన ఇండ్లు కట్టాలి అంటే ఉన్నది అమ్మాలి అనే పరిస్థితి తలెత్తిందన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పెద్ద పెద్ద నాయకులు రెండేళ్ల తర్వాత మీ వెంటే మేము అంటూ బీఆర్ఎస్‌లోకి వస్తారన్నారు. నల్లగొండ జిల్లాలో ఎలక్షన్ అంటే రాజకీయ ఘర్షణలు ఉండేవి. కానీ కేసీఆర్ వచ్చినాక, 60 ఏండ్లు వారు చేయని అభివృద్ధి పదేండ్లలో అభివృద్ధి చేసి చూపించినట్లు తెలిపారు. పేద ప్రజల కోసం కేసీఆర్ ఏమీ చేసిండో అన్ని బంద్ చేసి కమీషన్ పథకాలు మాత్రమే తీసుకొస్తున్నట్లు తెలిపారు. కారు 100 కిలోమీటర్ల వేగంతో వస్తుందని.. చెయ్యి ఖతం అవుతాదని, దుర్మార్గ ప్రభుత్వంనికిదే




పునాది అని తెలిపారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు హాలియా పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో

# రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో దళితుల దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**

**– జనాభా దామాషా ప్రకారం 8 వార్డులు కేటాయించాలి**
**మహా ఎంఆర్‌పీఎస్ డిమాండ్**

రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని మహా ఎంఆర్‌పీఎస్ డిమాండ్ చేసింది. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గాలకు తగిన న్యాయం చేయాలని, వార్డుల డెలిమిటేషన్‌లో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని మహా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తాజాగా చేపట్టిన డెలిమిటేషన్ ప్రకారం మొత్తం 300 వార్డులు ఏర్పాటు కాగా, అందులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి 24 వార్డులు కేటాయించారు. అయితే గతంలోనూ, ఇప్పుడు కూడా ఈ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వేషన్లు సరైన విధంగా అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ జనాభా 20 శాతం ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు.

**– 8 రిజర్వ్‌డ్ సీట్లు, జనరల్ స్థానాలలో లో ఒకటి దళితులకీ ఇవ్వాలిని అన్ని రాజకీయ పార్టీలకు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు.**

జనాభా దాప్రకారం కనీసం 8 వార్డులను ఎస్సీకి రిజర్వ్ చేయాలని, అదేవిధంగా జనరల్ వార్డులలో ఒకటిని ఎస్సీ



అభ్యర్థికి కేటాయించాలని మహా ఎంఆర్‌పీఎస్ డిమాండ్ చేసింది. ఇది ఎస్సీ వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించేందుకు అత్యంత అవసరమని 50 దళిత సంఘాలు తీర్మానం చేశాయని పేర్కొన్నారు. భూదాల విజయభాస్కర్ మాదిగ మాట్లాడుతూ రాబోయే జి ఎచ్ ఏం సి ఎలక్షన్ లో అన్ని రాజకీయ పార్టీలు మొదటి ప్రాధాన్యత దళిత ఉద్యమకారులకు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలలలో ఉన్న దళిత నాయకులకు కేటాయించాలి డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు, కిషన్ రావ్ మాట్లాడుతు రిజర్వేషన్ సాధన కోసం జోనల్ కమిషనర్, హైదరాబాద్ కమిషనర్, అధికారులు వద్దకు కమిటీ అందరితో పాటు కలిసి మన కుత్బుల్లాపూర్ లో రిజర్వేషన్ల సాధనకై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియచేశారు.

**– జి ఎచ్ ఏం సి ఎలక్షన్ రిజర్వేషన్ సాధన సమితి జాక్ ఏర్పాటు**

ఈ లక్ష్య సాధన కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో



రిజర్వేషన్ సాధన సమితి (జాక్) ఏర్పాటు చేసినట్లు ముత్యపాగ నర్సింగ్ రావ్ తెలిపారు. ఎస్సీ హక్కుల కోసం అన్ని దళిత సంఘాలను, ప్రజాసంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎస్సీ వర్గాలకు న్యాయమైన రిజర్వేషన్లు అమలు చేయకపోతే, పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భూదాల భాస్కర రావు, ముత్యపాగ నర్సింగ్ రావ్, బుచ్చయ్య, సిద్దయ్య, పెరుమాండ్ల గోపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లయ్య (కాక)గోపాల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పృథ్వీ, మహా ఎమ్ ఆర్ పి 2మహిళా నాయకురాలు జజల రమ్యా, సుమారు 50 మంది దళిత నాయకులు పాల్గొన్నారు.

# ఏకంగా ఆస్పత్రిలోనే డ్రగ్స్ వినియోగం వ్యక్తి అరెస్ట్



**హైదరాబాద్, డిసెంబర్ 20:** మరికొద్దిరోజుల్లో నూతన సంవత్సరం రానుంది. దీంతో డ్రగ్స్ మూలాలపై ఇప్పటికే నార్కొటిక్స్ బ్యూరోతో పాటు హైదరాబాద్ పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో నగరంలోని ఓ ఆస్పత్రిలో డ్రగ్స్ కలకలం రేపుతోంది. ఎస్ఆర్ నగర్ పరిధిలోని ప్రైవేటు ఆస్పత్రిలో కేఫిటేరియా మేనేజర్ వద్ద డ్రగ్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మేనేజర్ ఆసిఫ్ వద్ద ఎమ్‌డీఎమ్‌ఏ డ్రగ్స్‌ను పట్టుకున్నారు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారు. గత కొంతకాలంగా ఆసిఫ్ వ్యక్తిగతంగానే డ్రగ్స్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లి సేవిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చాయి. అయితే ఎమ్‌డీఎమ్‌ఏ డ్రగ్ ఎవరి ద్వారా ఆసిఫ్‌కు సరఫరా అవుతుందనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లో ప్రతీ సారి డ్రగ్స్ వినియోగం భారీగా ఉంటోంది. ఈ ఏడాది ఎక్కడా కూడా డ్రగ్స్ మాట వినపడొద్దనే ఉద్దేశంతో పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు. ఇందులో భాగంగా డ్రగ్స్ తీసుకుంటున్న ఆసిఫ్‌ను అదుపులోకి తీసుకుని పూర్తిగా విచారిస్తున్నారు పోలీసులు. అతడిచ్చే సమాచారంతో మరి కొంతమందిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం

# అది సిగ్గులేని సంసారం

**హైదరాబాద్, డిసెంబర్ 20:** కాంగ్రెస్‌లో చేరినా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్పుకునే ఆ పది మంది ఎమ్మెల్యేల జీవితం 'సిగ్గులేని సంసారం' అంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాట్ కామెంట్ చేశారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. స్పీకర్ విచిత్రమైన తీర్పు ఇచ్చారని, ఆ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో ఉంటే తమతోపాటు వచ్చి కూర్చోవాలని సవాల్ విసిరారు. 'చేర్చుకున్న వాళ్లు మా వాళ్లు కాదు' అని కాంగ్రెస్ చెబుతోందని ఎగతాళి చేశారు. కేసీఆర్.. తెలంగాణ సాధన వల్లే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని, లేకపోతే వారికి పదవులే లేవని తలసాని చెప్పారు. 'ఇంకా రెండేళ్లే... తర్వాత మనమే వస్తాం. ఎలా డ్యాన్స్ ఆడిస్తామో అలా ఆడిస్తాం' అని తలసాని హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సీఎం రేవంత్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీతో కాంగ్రెస్ మోసం చేసిందని, సంక్షేమ నిధులు ఎమ్మెల్యేల ఇళ్ల నుంచి వస్తున్నాయా అని ప్రశ్నించారు. సచివాలయం, ప్రజా భవన్ బాగాలేవని కాంగ్రెస్ అంటోంది.. మరి.. రోజూ అక్కడే ఎందుకు కూర్చొంటారని తలసాని ఎద్దేవా చేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ఇలాంటి దరిద్రమైన ప్రభుత్వం చూడలేదని తలసానిఅన్నారు. రాష్ట్రంలో 25 ఏళ్ల వరకు కాంగ్రెస్ అనే మాటే రాదని తలసాని జోస్యం చెప్పారు.



# తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం




**రంగారెడ్డి, డిసెంబరు20 :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని పీవీ ఎక్స్‌ప్రెస్‌వేపై శనివారం) ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పీవీ ఎక్స్‌ప్రెస్‌వేలోని పిల్లర్ నంబర్ 253 వద్ద మూడు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో అక్కడున్న స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రమాద ధాటికి వాహనాలు దెబ్బతినగా, పలువురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని అంబులెన్సుల ద్వారా సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయాల తీవ్రతపై పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై విచారణ ప్రారంభించారు. ఈ ప్రమాదం కారణంగా పీవీ ఎక్స్‌ప్రెస్‌వేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఉప్పర్‌పల్లి నుంచి ఆరంఘర్ చౌరస్తా వరకు వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ నిలిచిపోవడంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమంగా క్లియర్ చేస్తూ వాహనాలను మళ్లించేందుకు చర్యలు చేపట్టారు.

# సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయామని ఫ్రస్టేషన్



**ఆదిలాబాద్ జిల్లా:** సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు బరితెగిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలుచోట్ల గెలిచిన అభ్యర్థులపై దాడులకు దిగగా.. తాజాగా ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థి కుటుంబసభ్యులు ఏకంగా ఎడ్లబండిని అడ్డంపెట్టి రోడ్డునే మూసివేశారు. అంతటితో ఆగకుండా నచ్చజెప్పేందుకు వచ్చిన పోలీసులపైనా దాడికి తెగబడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం చిన్న బుగ్గారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి చంద్రకళపై బీఆర్ఎస్ అభ్యర్థి ఉజ్వల్ యాదవ్ గెలిచాడు. దీంతో చంద్రకళ భర్త, ఆమె కుటుంబసభ్యులు ఓటమిని జీర్ణించుకోలేకపోయారు. తమను ఓడించిన గ్రామస్తులపై కక్షతో తమ ఇంటి ముందు దారికి అడ్డంగా ఎడ్లబండిని పెట్టి రోడ్డును మూసివేశారు. అటువైపు నుంచి ఎవరూ వెళ్లకూడదని తీర్మానం చేశారు. ఇదే విషయంపై గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు వచ్చి ఎడ్లబండిని పక్కకు తీసి రోడ్డును క్లియర్ చేసేందుకు యత్నించారు. ఈ క్రమంలో ఎడ్లబండిని పక్కకు తీస్తున్న పోలీసులపై చంద్రకళ కుటుంబసభ్యులు దాడికి తెగబడ్డారు. ఓ కానిస్టేబుల్‌ను రాయితో చితకబాదారు. ఈ ఘటనలో ఎస్సై, కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. కాగా, దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది

## ప్రతిష్ఠాత్మకంగా 'ముస్తాబు' నిర్వహిస్తాం: మంత్రి డీబీవీ స్వామి



**ప్రకాశం, డిసెంబరు20 :** ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్‌లో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ) సూచించారు. శనివారం) పొన్నలూరులో స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ పి. రాజబాబు పాల్గొన్నారు. గ్రామంలో రూ. 65 లక్షల విలువైన రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని నిర్మించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేందుకు ఏపీ వ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముస్తాబు కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు నరమేధమే విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



**విశాఖపట్నం, డిసెంబరు20 :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై భారతదేశం అంతటా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఘటనలు మానవ హక్కుల ఉల్లంఘనగా భావిస్తూ వివిధ వర్గాలు గట్టిగా నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజల నుంచి రాజకీయ నాయకుల వరకు పలువురు ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నారు. హిందువులపై జరుగుతున్న హింసను అరికట్టాలని, బాధితులకు రక్షణ కల్పించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న ఘటనలను తప్పుబట్టారు. అక్కడ హిందువులపై జరుగుతున్న దాడులను 'నరమేధం'గా అభివర్ణిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న నరమేధంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం హిందువుల మీద జరుగుతున్న దాడులు నరమేధాన్ని ఖండించని వారు భారతీయులేనా? అని ప్రశ్నించారు. ఈ దాడులపై ఖండించని వారికి రాజకీయ పార్టీలకు భారతదేశంలో ఉండే నైతిక హక్కు ఉందా? అని నిలదీశారు. వీటిని ఖండించలేని వారిని మనమే దేశం నుంచి బహిష్కరిస్తామని విజయసాయిరెడ్డి హెచ్చరించారు. మొత్తంగా బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల అంశం భారత దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ ఘటనలపై మౌనం వహించడం దేశానికి, మానవత్వానికి ద్రోహమని విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో భావోద్వేగాలను రేకెత్తిస్తున్నాయి.

## తిరుమల అతిథి గృహంలో కోడిగుడ్లు చికెన్ చూశా

**తిరుమల:** తిరుమలలోని ఓ విశ్రాంతిగృహంలో తాను కోడిగుడ్లు, చికెన్ ఉన్నట్టు గుర్తించానని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంటూ ఓ వైసీపీ నేత విడుదల చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'శ్రీనివాస్ నాయక్ అనే నేను వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిని. 17వ తేదీన తిరుమలలోని కౌస్తుభం విశ్రాంతి భవనంలో 538 నెంబరు గదిని అద్దెకు తీసుకున్నా. అక్కడికి



వెళ్లే సమయంలో పారిశుధ్య కార్మికులు గదిని శుభ్రపరిచి చికెన్, కోడిగుడ్లు ఉన్న ఓ కవర్‌ను బయట పడేయడాన్ని గుర్తించా. లడ్డూలో కల్తీ జరిగిందని నానా రోత చేసిన సీఎం, డిప్యూటీ సీఎం, టీటీడీ ఛైర్మన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి. ఈ విషయాన్ని మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తా' అని ఆ వీడియోలో పేర్కొన్నారు. అయితే, ఆ వీడియోలో కోడిగుడ్లు కానీ, చికెన్ కానీ కనిపించకపోవడం గమనార్హం. 538 గదిలోకి కొందరు యాత్రికులు నిషేధిత వస్తువులైన కోడి గుడ్లను తెచ్చినట్టు తమ దృష్టికి వచ్చిందని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ శుక్రవారం రాత్రి ఓ ప్రకటన ద్వారా స్పందించింది. కోడిగుడ్లను తెచ్చిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేసింది.

## ప్రైవేట్ కొరియర్ సర్వీసులకు ధీటుగా పోస్టాఫీసులు



**అమరావతి, డిసెంబర్ 20:** రైల్వే తర్వాత అత్యధికంగా పోస్టల్ శాఖలో 4.50 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం నాడు విట్ యూనివర్సిటీలో జెన్ జెడ్ పోస్టాఫీసును కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. పోస్టల్ శాఖ ఉద్యోగులందరినీ సమర్థవంతంగా ఉపయోగించుకుంటే దేశంలోనే పటిష్టమైన శాఖగా పోస్టల్ డిపార్ట్‌మెంట్ నిలుస్తుందన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ రావడం వల్ల ఎక్కడెక్కడ ఏం జరుగుతుందో సులభంగా తెలుస్తోందని తెలిపారు. కేవలం లెటర్స్ బట్వాడాకే పరిమితం కాకుండా కాకుండా ఈ కామర్స్ ప్లాట్ ఫాంగా మార్చామని చెప్పారు. ప్రతి ఉద్యోగి తమ విధులు సజావుగా నిర్వహించేలా చూస్తున్నామన్నారు. సాంకేతికత సాయంతో ప్రైవేట్ కొరియర్ సర్వీసులకు ధీటుగా పోస్టాఫీసులను తయారు చేస్తున్నామని తెలిపారు. మార్కెటింగ్ కోసం ఓ నిపుణుడిని ప్రత్యేక అధికారిని నియమించామని.. మానవ వనరులను సక్రమంగా వాడుకోవడంపై దృష్టి సారించామని అన్నారు. జెన్ జెడ్ పోస్టాఫీసు ఏర్పాటు లక్ష్యం యువతను ప్రభుత్వ వ్యవస్థలో భాగస్వామ్యులను చేయడమే అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మూడు జెన్ జెడ్ పోస్టాఫీసులు ఏర్పాటు చేశామని.. దేశ వ్యాప్తంగా దాదాపు 50 జెన్ జెడ్ పోస్టాఫీసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోస్టల్ శాఖలో పెట్టే ఖర్చులతో 89 శాతం జీతాలకు సరిపోతున్నాయన్నారు. సామాజిక బాధ్యతగా చేసే కార్యక్రమాల వల్ల తాము ఎక్కువ చార్జీలు వసూలు చేయటం లేదని.. అందుకే ప్రత్యామ్నాయ ఆదా య మార్గాలు ఆలోచిస్తున్నామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారి యా, పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అక్రమాస్తుల కేసులో ఊహించని పరిణామం



**హైదరాబాద్, డిసెంబరు 20:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న నాంపల్లి సీబీఐ ప్రత్యేక కోర్టులో కీలక మార్పులు జరగడంతో విచారణ మరింత ఆలస్యమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటివరకు ఈ కేసు అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ, తుది దశకు చేరుకోకపోవడం రాజకీయ, న్యాయవర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది. తాజాగా నాంపల్లి సీబీఐ కోర్టు న్యాయాధికారి రఘురాం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్త న్యాయాధికారిగా పట్టాభిరామారావును నియమించారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుత న్యాయాధికారి ఈ నెల 22 తర్వాత రిలీవ్ కావాలని, 29వ తేదీ లోగా నూతన వ్యక్తి పోస్టింగ్‌లో చేరాలని ఆదేశాలు వెలువడ్డాయి. ఈ మార్పుతో జగన్ అక్రమాస్తుల కేసు విచారణను మరోసారి కొత్త న్యాయాధికారి ప్రారంభించనున్నారు. జగన్ అక్రమాస్తుల కేసులో గతంలో కూడా పలుమార్లు న్యాయాధికారులు మారడంతో విచారణ ప్రతిసారి మొదటి నుంచి ప్రారంభమవుతోందన్న విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా డిశ్చార్జ్ పిటిషన్ల విచారణ ఇప్పటికీ పూర్తికాకపోవడం గమనార్హం. ఏళ్ల తరబడి కేసు కొనసాగుతున్నా, ప్రధాన కేసులు ట్రయల్ దశకు వెళ్లకుండా నిలిచిపోయాయి. దీనికి కారణం పదేపదే డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు చేయడమేనన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధాన కేసుల విచారణకు వెళ్లకుండా అడ్డుకునేందుకు జగన్ తరఫున వ్యూహాత్మకంగా డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని న్యాయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ కారణంగా కేసు ముందుకు సాగడం లేదనే విమర్శలు వస్తున్నాయి. మరోవైపు, ఈ కేసు త్వరితగతిన విచారించి తీర్పులు వెల్లడించాలని గతంలో సుప్రీంకోర్టు, హైకోర్టులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విష యం తెలిసిందే. అయినప్పటికీ ఆ ఆదేశాలు అమల్లోకి రాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. న్యాయాధికారుల మార్పు, డిశ్చార్జ్ పిటిషన్లపై దీర్ఘకాల విచారణ వంటి అంశాల వల్ల జగన్ అక్రమాస్తుల కేసు ఎప్పటికప్పుడు ఆలస్యం అవుతూనే ఉంది. ఈ పరిస్థితి న్యాయవ్యవస్థపై ప్రజల్లో అనేక సందేహాలకు తావిస్తోంది. రాజకీయంగా కూడా ఈ కేసు ఎప్పుడు ముగుస్తుందన్న అంశం కీలకంగా మారింది. కొత్త న్యాయాధికారి పట్టాభిరామారావు బాధ్యతలు చేపట్టిన తర్వాత అయినా విచారణ వేగవంతమవుతుందా? ప్రధాన కేసులు ట్రయల్‌కు వెళ్లే అవకాశముందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మొత్తంగా జగన్ అక్రమాస్తుల కేసులో జాప్యం అవుతోండటంతో న్యాయ ప్రక్రియపై, కేసు భవితవ్యంపై రాజకీయ, సామాజిక వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

## జీరాంజీ బిల్లుతో పేదలకు లాభం లేదు



**విజయవాడ, డిసెంబర్ 20:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీరాంజీ బిల్లు వల్ల పేదలకు ఎటువంటి ఉపయోగమూ లేదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. గతంలో ఉన్న ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేసి కొత్తగా జీరాంజీ పథకాన్ని తీసుకొచ్చారని కేంద్ర ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు. దీనిలో కార్మికులకు గానీ, రాష్ట్రాలకు గానీ ఎటువంటి హక్కులూ లేవన్నారు. గతంలో కనీసం 100 రోజులు పని పేరుతో 50 రోజులన్నా కార్మికులకు ఉపాధి లభించేదని.. ఇప్పుడు కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఉండేలా చేశారని విమర్శించారాయన. ఉపాధి హామీ పథకం వ్యవసాయ పనులకు ఆటంకమని చెబుతున్నారని.. అలాంటిదేమీ లేదని అనేక నివేదికలు, పరిశోధనలు బయటపెట్టాయని రాఘవులు తెలిపారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల శ్రమను కార్పొరేట్లు దోచుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందన్నారాయన. పథకంలో నిధుల వాటా గతంలో కేంద్రానికి 90 శాతం రాష్ట్రానికి 10 శాతం వాటా ఉండేదని.. కానీ, ఇప్పుడు 60:40 శాతంగా మార్చి, రాష్ట్రాలపై భారం మోపుతున్నారని కేంద్ర ప్రభుత్వం తీరును ఎండగట్టారాయన. ఆకలిచావులు, వలసలు నివారించేందుకు ఉపయోగపడిన ఈ చట్టాన్ని రద్దు చేయడం వల్ల మళ్లీ ఆకలిచావులు పెరిగే ప్రమాదం ఉందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారుఈ పథకానికి నిధుల కేటాయింపు డిమాండ్‌ను బట్టి కాకుండా.. రాజకీయ అవసరాలకు తగిన విధంగా కేటాయించేలా నిబంధనలు రూపొందించారని రాఘవులు విమర్శించారు. గతంలో కేంద్రం ముందుగానే నిధులు ఇచ్చేదని.. ఇప్పుడు పనిచేసిన తరువాత బిల్లు ఇచ్చేలా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఉపాధి కల్పనలో ఆలస్యమయితే గతంలో కేంద్రమే పెనాల్టీ చెల్లించేదని.. ఇప్పుడు ఆ బాధ్యతను రాష్ట్రం మీదకు నెట్టేశారని వివరించారు. ఈ అంశంపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి మాట్లాడటం లేదని, ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ కూడా గట్టిగా ప్రశ్నించడం లేదని రాఘవులు విమర్శించారు. సెలక్టు కమిటీకి పంపించాలని చెప్పి వైసీపీ చేతులు ముడుచుకు కూర్చుందని.. ఈ రెండు పార్టీలు మోడీని చూసి భయపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు మోడీతో అనుసరిస్తున్న తీరువల్ల రాష్ట్రానికి తీవ్రనష్టం వాటిల్లుతుందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమకు అనువుగా ఉండేలా పారిశ్రామిక పాలసీని మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాఘవులు డిమాండ్ చేశారు.

## అమరావతికి ఐకానిక్ కళ కృష్ణానదిపై 6 లేన్ల అద్భుతం





**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని దేశంలోని ప్రధాన నగరా లతో అనుసంధానంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఫోకస్ పెట్టారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో కూడిన గ్రీన్ ఫీల్డ్ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇక ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ంలోని జాతీయ రహదారుల నెట్‌వర్క్ బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ భేటీలో ప్రధానంగా కృష్ణానదిపై ప్రతిపాదించిన 6 లేన్ల ఐకానిక్ కేబుల్ స్టెడ్ వంతెన నిర్మాణంపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చర్చించారు. రాజధాని అమరావతికి తలమానికంగా నిలిచే ఈ ఐకానిక్ వంతెన నిర్మాణ బాధ్యతను జాతీయ రహదారుల సంస్థ చేపట్టాలని సీఎం చంద్రబాబు కోరారు. మూలపాడు వద్ద నిర్మించే ఈ వంతెన ద్వారా అమరావతిని మూడు కీలక జాతీయ రహదారులతో అనుసంధానించవచ్చని వివరించారు. విజయవాడ–హైదరాబాద్, చెన్నై–కోల్‌కతా జాతీయ రహదారులతో పాటు తీరప్రాంత రోడ్ కారిడార్‌ను ఈ వంతెన నేరుగా కలుపుతుందని సీఎం తెలిపారు. హైదరాబాద్ %-% అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవేహైదరాబాద్ నుండి అమరావతి వరకు ప్రతిపాదించిన గ్రీన్ ఫీల్డ్ హైవే గురించి గడ్కరీతో సీఎం చర్చించారు. ఈ హై-స్పీడ్ యాక్సెస్ కంట్రోల్ రోడ్డు అందుబాటులోకి వస్తే రెండు ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని స్పష్టం చేశారు. అమరావతిని నేషనల్ హైవే గ్రిడ్‌లో ఒక మొబిలిటీ కేంద్రంగా, లాజిస్టిక్స్ నోడ్‌గా మార్చడమే తమ లక్ష్యమని సీఎం వెల్లడించారు. ఆర్థిక ప్రగతికి రహదారులే సూచిక దేశంలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ విస్తరణలో నితిన్ గడ్కరీ చేస్తున్న కృషిని చంద్రబాబు ఈ సందర్భంగా కొనియాడారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు సీఎం. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సీలార్ మిట్టల్‌తో స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.. గతంలోనూ 104, 108లు ప్రైవేట్‌కే ఇచ్చారు కదా? ప్రశ్నించారు. రుషికొండను గుండు కొట్టారని విమర్శించారు. రుషికొండకు రూ. 500 కోట్లు ఖర్చు చేశారని.. ఆ సొమ్ములతో మెడికల్ కాలేజ్ కట్టొచ్చన్నారు. వైసీపీ హయాంలో ఏజెన్సీని గంజాయి వనంగా మారిస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చి కాఫీవనంగా మార్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు .రహదారుల అభివృద్ధి కేవలం కనెక్టివిటీ మాత్రమే కాకుండా, ప్రాంతాల ఆర్థిక ప్రగతికి బలమైన పునాదులు వేస్తాయని ఆయన అభిప్రాయ పడ్డారు. అమరావతిని జాతీయ రహదారులతో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా అనుసంధానించడం ద్వారా రాజధాని అభివృద్ధి వేగవంతం అవుతుందని సీఎం విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరగా, దీనిపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

## అలిపిరి చెక్ పోస్ట్ వద్ద సెక్యూరిటీ లగేజీ స్కానర్ కోసం టీటీడీకి రూ.38 లక్షలు విరాళం



**తిరుమల :** అలిపిరి చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేయనున్న సెక్యూరిటీ లగేజీ స్కానర్ కోసం ఇండియన్ బ్యాంక్ రూ. 37,97,508 టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మేరకు తిరుమల లోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరికి ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్ మేనేజర్ ప్రణేశ్ కుమార్ విరాళం డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎం. సెల్వరాజ్, డిప్యూటీ జోనల్ మేనేజర్ ఇందిరా, తిరుమల బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర పాల్గొన్నారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.31 కోట్లుతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 4.31 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 64,729 మంది భక్తులు దర్శించుకోగా 22,162 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.

## పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటాం: మంత్రి నాదెండ్ల



**కృష్ణా, డిసెంబర్ 20:** జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ (శనివారం) పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని తెలిపారు. సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు. భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదును రైతు ఖాతాలో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# టీ20 వరల్డ్‌కప్‌నకు భారత్ జట్టు ప్రకటన







టీ20 వరల్డ్‌కప్‌కు భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా టోర్నీలో జట్టును నడిపించనున్నాడు. ఈ జట్టుకు ఆల్?రౌండర్ అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అయితే వైస్?కెప్టెన్ శుభ్‌మన్ గిల్?కు సెలక్టర్లు షాకిచ్చారు. అతడిని ఈ టోర్నీకి ఎంపిక చేయలేదు. అటు యశస్వీ జైస్వాల్?కు కూడా నిరాశే మిగిలింది. ఈసారి ఇషాన్ కిషన్?కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. చాలా కాలంగా జట్టుకు దూరంగా ఉన్న ఇషాన్?ను ఈ జట్టులో స్థానం దక్కించుకున్నాడు. ఇషాన్ 2023లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్? ఆడాడు. ఆ తర్వాత దాదాపు రెండేళ్లు టీమ్‌ఇండియా జట్టుకు ఎంపిక కాలేదు.టీమ్‌ఇండియా వరల్డ్?కప్ జట్టు - అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజు శాంసన్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, అక్షర్ పటేల్ ( వైస్ కెప్టెన్), రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తికాగా, ఈ టోర్నీ వచ్చే ఏడాది ఫిబ్రవరి 07న ప్రారంభం కానుంది. ఈ పొట్టి టోర్నీకి భారత్- శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఫైనల్? మ్యాచ్ మార్చి 8న జరగనుంది. టీమ్‌ఇండియా తన తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న %ఖూూా%తో ఆడనుంది.

# విజయ్ హజారే ట్రోఫీకి రోహిత్ శర్మ సై



టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ విజయ్ హజారే ట్రోఫీలో ఆడనున్నాడు. ఇప్పటికే ఈ టోర్నీలో ఆడటానికి విరాట్ కోహ్లీ కూడా సుముఖంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నెల 24 నుంచి దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ ప్రారంభం కానుంది. ఇందులో ముంబై తరఫున హిట్‌మ్యాన్(%=శీష్ట్రత్ ాష్ఘుతీఝు%) రెండు మ్యాచుల్లో ఆడనున్నట్లు సమాచారం. సూర్య కుమార్ యాదవ్, యశస్వి జైస్వాల్, అజింక్య రహానే, శివమ్ దూబె తదితరులు ప్రారంభ మ్యాచులకు గైర్హాజరు కానున్నారు.'యశస్వి, దూబె, రహానే తొలి రెండు మ్యాచులకు ముంబై జట్టులో ఉండరు. సెలక్షన్ ప్యానల్ యువ క్రికెటర్లకు అవకాశం ఇవ్వనుంది. యశస్వి అజీర్తి సమస్యలతో బాధ పడుతున్నాడు. ప్రస్తుతం అతడు చికిత్స తీసుకుంటున్నాడు' అని ముంబై చీఫ్ సెలక్టర్ సంజయ్ పాటిల్ తెలిపారు. ముంబై జట్టు గ్రూప్ సిలో ఉంది. దీంతో పాటు పంజాబ్, ఉత్తరాఖండ్, సిక్కిం, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, గోవా, హిమాచల్ ప్రదేశ్ ఈ గ్రూపులోనే ఉన్నాయి. డిసెంబర్ 24న ముంబై తన తొలి మ్యాచును సిక్కింతో ఆడనుంది.పంత్ కెప్టెన్సీలో కోహ్లీ.మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఢిల్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ జట్టుకు టెస్ట్ టీమ్ వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ మ్యాచులు డిసెంబర్ 24 నుంచి జనవరి 8 వరకు అహ్మదాబాద్, రాజ్‌కోట్, జైపూర్ వేదికగా జరగనున్నాయి. నాకౌట్ మ్యాచులను జనవరి 12 నుంచి జనవరి 18 వరకు సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్ బెంగళూరు మైదానంలో నిర్వహించనున్నారు.

# నేను కోలుకుంటున్నా త్వరలోనే మైదానంలోకి వస్తా: యశస్వి జైస్వాల్



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025లో ముంబై, రాజస్థాన్ మ్యాచ్ సమయంలో స్టార్ ప్లేయర్ యశస్వి జైస్వాల్ ఉదర సంబంధ సమస్య ఎదుర్కొన్న విషయం తెలిసిందే. దీంతో అతడిని ముంబైలోని ఆదిత్య బిర్లా హాస్పిటల్‌లో చేర్చారు. రెండు రోజుల్లో రెండు కిలోల వరకు బరువు తగ్గినట్లు, వైద్యులు 10 రోజుల వరకు విశ్రాంతి సూచించినట్లు వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో తన హెల్త్ అప్‌డేట్‌పై యశస్వి( స్పందించాడు. సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టాడు.'నా ఆరోగ్యం కుదుట పడాలని కోరుకుంటున్న అందరికీ ధన్యవాదాలు. నేను కోలుకుంటున్నా. ప్రస్తుతం నా ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉంది. నన్ను జాగ్రత్తగా చూసుకుంటూ చికిత్స అందిస్తున్న వైద్యులకు నా కృతజ్ఞతలు. త్వరలోనే మళ్లీ మైదానంలోకి రావాలని ఎదురుచూస్తున్నా' అని జైస్వాల్ 'ఎక్స్'లో పేర్కొన్నాడు.డిసెంబర్ 24 నుంచి విజయ్ హజారే ట్రోఫీ ప్రారంభం కానుంది. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా యశస్వి జైస్వాల్ ప్రారంభంలో కొన్ని మ్యాచులకు గైర్హాజరయ్యే అవకాశం ఉంది. అలాగే జనవరి 11 నుంచి న్యూజిలాండ్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఇందులో భాగంగా మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. ఇటీవల టీమిండియా-దక్షిణాఫ్రికా మధ్య విశాఖపట్నం వేదికగా జరిగిన మూడో వన్డేలో అతడు సెంచరీతో సత్తా చాటాడు. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌లోనూ అతడికి జట్టులో చోటు దక్కే ఛాన్స్ ఉంది.

# ఆ టికెట్లపై క్లారిటీ ఇచ్చిన ఇండియన్ రైల్వే






ప్రయాణికులు రిజర్వ్ చేయని రైలు టిక్కెట్ల ముద్రిత కాపీని తప్పనిసరిగా తీసుకెళ్లాలని ఎటువంటి సూచన జారీ చేయలేదని భారత రైల్వే శుక్రవా రం స్పష్టం చేసింది. ప్రస్తుత నిబంధనలలో మార్పును సూచించిన కొన్ని మీడియా నివేదికలకుపై రైల్వే స్పందించింది. ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో బుక్ చేసుకున్నా, అన్‌రిజర్వ్ టిక్కెట్లను బుక్ చేసుకుని, భౌతికంగా ప్రింట్ తీసుకున్న ప్రయాణీకులు, ప్రస్తుత నిబంధనల ప్రకారం, ప్రయాణ సమయంలో ఆ టికెట్‌ను తీసుకెళ్లాల్సి ఉంటుందని రైల్వేలు అధికారిక వివరణలో పేర్కొన్నాయి. అయితే అన్‌రిజర్వ్‌డ్ టిక్కెట్లు డిజిటల్‌గా బుక్ చేసుకున్నప్పుడు, భౌతికంగా ప్రింట్ తీసుకోని సందర్భాలలో ప్రయాణికులు ధృవీకరణ ప్రయోజనాల కోసం డిజిటల్ టికెట్‌ను బుక్ చేసుకున్న అదే మొబైల్ పరికరంలో చూపించడానికి అనుమతి ఉంది.టీటీఈలు ఇకపై మొబైల్ ఫోన్లలో టిక్కెట్లు అంగీకరించరని సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రైల్వేలు ఆ వాదనను తోసిపుచ్చాయి. అంతేకాకుండా రిజర్వేషన్ చార్టులను తయారు చేసే సమయంలో కూడా రైల్వేలు మార్పులు చేశాయిచార్ట్ ఎప్పుడు తయారు అవుతుందిరైలు బయలుదేరడానికి 4 గంటల ముందు రైలు మొదటి చార్ట్ తయారు అవుతుంది.రెండవ, చివరి చార్ట్ రైలు బయలుదేరడానికి అరగంట ముందు తయారు చేస్తారు.మొదటి చార్ట్ తర్వాత ఖాళీగా ఉన్న సీట్లు రెండవ చార్ట్‌లోని వేచి ఉన్న, ప్రయాణికులకు కేటాయిస్తారు.చివరి నిమిషంలో రద్దు చేసుకున్న సందర్భంలో ఖాళీగా ఉన్న సీట్లను నేరుగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నవారికి బదిలీ చేస్తారు. దీనివల్ల సీటు కన్ఫర్మ్ అయ్యే అవకాశాలు పెరుగుతాయి.రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో భారతీయ రైల్వేలలో బుక్ చేయబడిన అన్ని రిజర్వ్‌డ్ టిక్కెట్లలో ఇప్పుడు 87% ఇ-టిక్కెట్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవలి సంవత్సరాలలో ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ అపారమైన ప్రజాదరణను ఇది స్పష్టంగా ప్రదర్శిస్తుంది. ప్రాసెసింగ్ సౌలభ్యం, వేగవంతమైన సేవ కారణంగా చాలా మంది ప్రయాణికులు ఇప్పుడు రైల్వే స్టేషన్ కౌంటర్లలో లైన్‌లో వేచి ఉండటం కంటే ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి ఇష్టపడతారు

# 4 రోజులుగా పెరుగుతున్న పతంజలి ఫుడ్స్ షేర్లు ఇన్వెస్టర్లకు రూ.3900 కోట్ల లాభం




పతంజలి ఫుడ్స్ షేర్లు తిరిగి మునుపటి ఊపును పొందినట్లు కనిపిస్తోంది. డిసెంబర్ 15 నుండి కంపెనీ షేర్లు దాదాపు 7% లాభపడ్డాయి. దీని వలన పెట్టుబడిదారులకు దాదాపు రూ.3,900 కోట్ల లాభాలు వచ్చాయి. ముఖ్యంగా ఈ పెరుగుదల మరోసారి కంపెనీ విలువను రూ.61,000 కోట్లకు పెంచింది. ఈరోజు శు క్రవారం ట్రేడింగ్ సెషన్‌లో పతంజలి ఫుడ్స్ షేర్లు 2.75% వరకు పెరిగాయి. పతంజలి ఫుడ్స్ గురించి స్టాక్ మార్కెట్ డేటా ఏం చెబుతుందో తెలుసుకుందాం.షేర్లలో పెరుగుదల:వారంలోని చివరి ట్రేడింగ్ రోజున పతంజలి షేర్లు గణనీయమైన పెరుగుదలను చూస్తున్నాయి. మధ్యాహ్నం 12:50 గంటలకు కంపెనీ షేర్లు 1.20 శాతం పెరిగి రూ.558.30 వద్ద ట్రేడవుతున్నాయి. ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీ షేర్లు 2.75 శాతం పెరిగి రూ.566.85కి చేరుకున్నాయి. కంపెనీ షేర్లు రూ.555.65 వద్ద ప్రారంభమయ్యాయి. అయితే అంతకుముందు రోజు అవి రూ.551.70 వద్ద ముగిశాయి. శు క్రవారం కంపెనీ షేర్లు 52 వారాల కనిష్ట స్థాయి నుండి 13 శాతానికి పైగా పెరిగాయి. ఈ వారం ప్రారంభంలో కంపెనీ షేర్లు గతంలో రూ.500 వద్ద 52 వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. దీని తరువాత కంపెనీ షేర్లు గణనీయమైన పెరుగుదలను చూశాయి.వరుసగా 4 రోజుల్లో..కంపెనీ షేర్లు వరుసగా నాలుగు రోజులుగా పెరుగుతూనే ఉన్నాయి. డిసెంబర్ 15వ తేదీ సోమవారం నుండి కంపెనీ షేర్లు క్రమంగా పెరుగుతున్నాయి. డేటా ప్రకారం.. కంపెనీ షేర్లు డిసెంబర్ 15వ తేదీన రూ.531.20 వద్ద ముగిశాయి. డిసెంబర్ 19న రూ.566.85కి పెరిగాయి. అంటే కంపెనీ షేర్లు దాదాపు 7 శాతం లాభపడ్డాయి. అయితే ఒక నెలలో కంపెనీ షేర్లు 4 శాతానికి పైగా పడిపోయాయి. గత ఆరు నెలల్లో కంపెనీ షేర్లు 2 శాతానికి పైగా పెరిగాయి. గత ఐదు సంవత్సరాలలో కంపెనీ దాదాపు 61 శాతం పెట్టుబడిదారులకు తిరిగి ఇచ్చింది.వరుసగా నాలుగు రోజులు లాభాలు నమోదు చేయడంతో కంపెనీ వాల్యుయేషన్ గణనీయంగా పెరిగింది. డిసెంబర్ 15న కంపెనీ వాల్యుయేషన్ రూ.57,785.44 కోట్లుగా ఉందని, డిసెంబర్ 19న ట్రేడింగ్ సెషన్‌లో రూ.61,663.54 కోట్లకు చేరుకుందని డేటా చూపిస్తుంది. అంటే ఈ కాలంలో కంపెనీ వాల్యుయేషన్ లేదా పెట్టుబడిదారుల లాభాలు రూ.3,878.1 కోట్లు పెరిగాయి. కంపెనీ క్రమంగా పెరుగుతోంది. రాబోయే రోజుల్లో కంపెనీ షేర్లు మరిన్ని లాభాలను చూడవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

# భారీగా తగ్గిన, బంగారం, వెండి ధరలు




దేశీయ డిమాండ్ నుండి ప్రపంచ ఉద్రిక్తతలు, ఇతర అంశాల వరకు అనేక ప్రధాన కారణాలు వెలుగులోకి వచ్చాయి. వెండి ధరల పెరుగుదలకు పారిశ్రామిక డిమాండ్ ప్రధాన కారణమని నమ్ముతారు. సౌర ఫలకాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్లు, గ్రీన్..ప్రతి రోజు బంగారం ధరల్లో మార్పుచేర్పులు కొనసాగుతూనే ఉన్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు అంతకు రెట్టింపు ధర పెరుగుతోంది. మన భారతీయ సాంప్రదాయంలో మహిళలు బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. ప్రస్తుతం సామాన్యుడు గ్రాము బంగారం కొనాలంటేనే భయపడే రోజులు వచ్చాయి. ఇప్పుడు పది గ్రాముల బంగారం కొనాలంటేనే లక్షా 35 వేల వరకు చెల్లించుకోవాల్సిందే. %+శీశ్రీ౦, ాఉశ్రీజవతీాతీఉవౌఎవం%: ప్రతి రోజు బంగారం ధరల్లో మార్పుచేర్పులు కొనసాగుతూనే ఉన్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు అంతకు రెట్టింపు ధర పెరుగుతోంది. మన భారతీయ సాంప్రదాయంలో మహిళలు బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. ప్రస్తుతం సామాన్యుడు గ్రాము బంగారం కొనాలంటేనే భయపడే రోజులు వచ్చాయి. ఇప్పుడు పది గ్రాముల బంగారం కొనాలంటేనే లక్షా 35 వేల వరకు చెల్లించుకోవాల్సిందే.అయితే ప్రతి రోజు ఉదయం 10 గంటల సమయంలో బంగారం ధరలు అప్‌డేట్ అవుతుంటాయి. ఈ సమయంలో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ప్రస్తుతం శు క్రవారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై 660 రూపాయల వరకు తగ్గింది. దీంతో ఇప్పుడు తులం ధర రూ.1,34,180 వద్ద ట్రేడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,000 వద్ద కొనసాగుతోంది.అయితే ప్రతి రోజు ఉదయం 10 గంటల సమయంలో బంగారం ధరలు అప్‌డేట్ అవుతుంటాయి. ఈ సమయంలో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ప్రస్తుతం శు క్రవారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై 660 రూపాయల వరకు తగ్గింది. దీంతో ఇప్పుడు తులం ధర రూ.1,34,180 వద్ద ట్రేడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,23,000 వద్ద కొనసాగుతోంది.ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ మొదలైంది. అందుకే చాలా మంది బంగారం, వెండి కొనుగోలులో బిజీగా ఉన్నారు. చాలా మంది వ్యక్తిగత ఉపయోగం కోసం, వారి భవిష్యత్తు కోసం కూడా బంగారం, వెండిని కొనుగోలు చేస్తారు. మీరు కూడా ఇలాంటిదే ఆలోచిస్తుంటే, కొనుగోలు చేసే ముందు బంగారం, వెండి ధరలను ఖచ్చితంగా తనిఖీ చేయాలి.ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ మొదలైంది. అందుకే చాలా మంది బంగారం, వెండి కొనుగోలులో బిజీగా ఉన్నారు. చాలా మంది వ్యక్తిగత ఉపయోగం కోసం, వారి భవిష్యత్తు కోసం కూడా బంగారం, వెండిని కొనుగోలు చేస్తారు. మీరు కూడా ఇలాంటిదే ఆలోచిస్తుంటే, కొనుగోలు చేసే ముందు బంగారం, వెండి ధరలను ఖచ్చితంగా తనిఖీ చేయాలి. ఇక వెండి ధరల్లో ఈ గణనీయమైన పెరుగుదల కొనసాగుతోంది. వెండి కూడా ఏ మాత్రం తగ్గకుండా పరుగులు పెడుతోంది. అయితే ప్రస్తుతం మాత్రం కిలో వెండిపై ఏకంగా రూ.2000 వరకు దిగి వచ్చింది. ప్రస్తుతం కిలోతగ్గకుండా పరుగులు పెడుతోంది. అయితే ప్రస్తుతం మాత్రం కిలో వెండిపై ఏకంగా రూ.2000 వరకు దిగి వచ్చింది. కిలో వెండి ధర రూ.2,21,000 వద్ద కొనసాగుతోంది. దేశీయ డిమాండ్ నుండి ప్రపంచ ఉద్రిక్తతలు, ఇతర అంశాల వరకు అనేక ప్రధాన కారణాలు వెలుగులోకి వచ్చాయి. వెండి ధరల పెరుగుదలకు పారిశ్రామిక డిమాండ్ ప్రధాన కారణమని నమ్ముతారు. సౌర ఫలకాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాలలో వెండికి బలమైన డిమాండ్ దాని నిరంతర పెరుగుదలకు దారితీసింది. ఇక హైదరాబాద్, చెన్నై, కేరళ ప్రాంతాల్లో అయితే ధర భారీగా ఉంది. ఇక్కడ కిలో వెండి ధర రూ.2,21,000 వద్ద కొనసాగుతోంది. దేశీయ డిమాండ్ నుండి ప్రపంచ ఉద్రిక్తతలు, ఇతర అంశాల వరకు అనేక ప్రధాన కారణాలు వెలుగులోకి వచ్చాయి. వెండి ధరల పెరుగుదలకు పారిశ్రామిక డిమాండ్ ప్రధాన కారణమని నమ్ముతారు. సౌర ఫలకాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాలలో వెండికి బలమైన డిమాండ్ దాని నిరంతర పెరుగుదలకు దారితీసింది.

# ఈ మాస్ కా బాప్ ఎవరో గుర్తుపట్టారా



అయన పేరే ఓ సెన్సేషన్, ఆయనకు ఉండే క్రేజ్ నెక్స్ట్ లెవల్.. స్టార్ హీరో కాకపోయినా%ా% ఆ రేంజ్ లో పాపులర్ అయ్యాడు ఆ నటుడు. పలు రకాల వైవిధ్యమైన పాత్రలు చేసి ప్రేక్షకుల మెప్పు పొందాడు. విభిన్నమైన కథలతో సినిమాలు చేసి విశేషంగా ఆకట్టుకున్నాడు. నిన్నటి వరకు కడుపుబ్బా నవ్వించిన ఆయన ఇక ఇప్పుడు రూటు మార్చి.. మాస్ లుక్ లో భయపెట్టడానికి వస్తున్నాడు. ఇంతకూ పై ఫొటోలో ఉన్న మోస్ట్ ఫేమస్ యాక్టర్ ఎవరో గుర్తుపట్టారా.? చాలా మంది ఆయన ఎవరో కనిపెట్టలేక పోవచ్చు.. కష్టపడకండి మీ కోసం మేమే ఆయన ఎవరో రివీల్ చేస్తాం.. ? పేరు చెప్పగానే షాక్ అయ్యి షేక్ అవుతారు జాగ్రత్త..సినిమాలు తక్కువే కానీ క్రేజ్ మాత్రం ఫుల్.. మరీ అంత క్యూట్ గా ఉంది ఏంది మావ..!పై ఫొటోలో మాస్ కా బాప్ లుక్ లో అదరగొట్టింది మరెవరో కాదు బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు . హీరో అంటే హ్యాండ్సమ్‌గా ఉండాలి, మంచి బాడీ ఉండాలి, డాన్స్ స్కిల్స్ ఉండాలి అని అనుకుంటారు. కానీ అలాంటివి ఏమీ లేకుండా హిట్స్ అందుకొని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిపోయాడు సంపూర్ణేష్ బాబు. హృదయకాలేయం సినిమాతో హీరోగా ఇండస్ట్రీకి పరిచయం అయ్యాడు సంపూర్ణేష్. సోషల్ మీడియా ద్వారా సంపూర్ణేష్ బాబు మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. ఇక హృదయకాలేయం అనే సినిమాతో హీరోగా పరిచయం అయ్యాడు. ఈ సెటైరికల్ మూవీలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు.ఇండస్ట్రీలో తోప్ హీరోయిన్.. ఎఫైర్స్‌కు కొదవే లేదు.ఇండస్ట్రీలో తోప్ హీరోయిన్.. ఎఫైర్స్‌కు కొదవే లేదు.. కట్ చేస్తే 50ఏళ్ల వయసులోనూ సింగిల్ఆతర్వాత కొబ్బరిమట్ట , సింగం 123 లాంటి సినిమాల్లో మెప్పించారు. అలాగే కొన్ని సినిమాల్లో గెస్ట్ రోల్స్ లోనూ నటించి మెప్పించాడు సంపూర్ణేష్. ఇక ఇప్పుడు రూటు మార్చి మాస్ అవతార్ లో దర్శనమిచారు. కొంతకాలంగా సంపూర్ణేష్ బాబు సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ఇక ఇప్పుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నాని నటిస్తున్న ప్యారడైజ్ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. కాగా తాజాగా ఆయన లుక్ ను రిలీజ్ చేశారు మేకర్స్.. ఇక పై సంపూర్ణేష్ బాబు కామెడీ నటుడు కాదు అంటూ సోషల్ మీడియాలో ఆయన లుక్ ను రిలీజ్ చేశారు. ఈ లుక్ అదిరిపోయింది. సంపూని సరికొత్త లుక్ లోనే కాదు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలో చూపించనున్నాడు దర్శకుడు శ్రీకాంత్. అలాగే ఈ సినిమాలో మోహన్ బాబు కూడా నటిస్తున్నారు.

# ఆరుగురు హీరోలు రిజెక్ట్ చేశారు రికార్డ్ క్రియేట్ చేసిన బాలకృష్ణ



నందమూరి నటసింహం బాలకృష్ణ గురించి చెప్పక్కర్లేదు. కథల ఎంపికలో ఆయన తీసుకునే జాగ్రత్తల గురించి తెలిసిందే. కథ నచ్చితే ఎలాంటి రిస్క్ చేయడానికైనా రెడీగా ఉంటారు. ఇప్పటివరకు ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నారు. అయితే బాలయ్య కెరీర్ లో ఓ సినిమా మాత్రం చాలా ప్రత్యేకం. 1984లో వచ్చిన ఆ మూవీ అప్పట్లో భారీ విజయాన్ని అందుకుంది. అంతేకాదు.. అప్పట్లో ఆ సినిమాను దాదాపు ఆరుగురు హీరోలు రిజెక్ట్ చేశారట. మెగాస్టార్ చిరంజీవి, కృష్ణ, శోభన్ బాబు, కృష్ణం రాజుతోపాటు మరికొందరు హీరోలు సైతం ఈ స్టోరీని వదులుకున్నారట. మొత్తం ఆరుగురు హీరోలు రిజెక్ట్ చేసినా బాలయ్య మాత్రం కథ నచ్చడంతో ఆ సినిమాలో నటించి విజయాన్ని అందుకున్నారు.డైరెక్టర్ కె. మురళీమోహనరావు దర్శకత్వం వహించిన ఆ సినిమాను సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మించారు. ఈ సినిమా బాలయ్య కెరీర్ మలుపు తిప్పింది. అదే కథానాయకుడు. ఈ మూవీ బాలయ్య కెరీర్ లోనే మెమరబుల్ మూవీగా నిలిచింది. 1984లో విడుదలైన ఈ మూవీలో బాలయ్య జోడిగా విజయశాంతి నటించారు. అలాగే అల్లు రామలింగయ్య, చంద్రమోహన్, సీనియర్ నటి శారద కీలకపాత్రలు పోషించారు. అప్పట్లో ఈ మూవీ భారీ విజయాన్ని సాధించింది.ఇదెలా ఉంటే.. ఇటీవలే అఖండ 2 సినిమాతో మరో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు బాలయ్య. డైరెక్టర్ బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ మూవీ డిసెంబర్ 12న విడుదలైంది. ప్రస్తుతం ఈ మూవీకి అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది.

# ఇండస్ట్రీలో ఆయనే నాకు గురువు ఆసక్తికర విషయం చెప్పిన సమంత

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వడానికి రెడీగా ఉంది. ఇటీవలే ఈ అమ్మడు పెళ్లి చేసుకుంది. ఏ మాయ చేశావే సినిమాతో ఇండస్ట్రీలోకి పరిచయం అయ్యింది సమంత. ఆ తర్వాత తక్కువ సమయంలోనే ఈ చిన్నది స్టార్‌గా మారిపోయింది. దాదాపు అందరు స్టార్ హీరోల సినిమాల్లో నటించి మెప్పించింది. తెలుగు, తమిళ్ భాషల్లో సూపర్ హిట్ సినిమాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ సమంత, నాగ చైతన్యను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత మనస్పర్థల కారణంగా విడిపోయారు. ఇక విడిపోయిన తర్వాత సమంత, నాగ చైతన్య ఎవరి లైఫ్‌లో వారు బిజీగా ఉన్నారు. ఇదిలా ఉంటే సమంత మాయోసైటిస్ కారణంగా ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ తీసుకుంది. ఇక ఇప్పుడు తిరిగి సినిమాల్లో నటించడానికి రెడీ అవుతుంది.సమంత, నాగ చైతన్యను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత మనస్పర్థల కారణంగా విడిపోయారు. ఇక విడిపోయిన తర్వాత సమంత, నాగ చైతన్య ఎవరి లైఫ్‌లో వారు బిజీగా ఉన్నారు. ఇదిలా ఉంటే సమంత మాయోసైటిస్ కారణంగా ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ తీసుకుంది. ఇక ఇప్పుడు తిరిగి సినిమాల్లో నటించడానికి రెడీ అవుతుంది.ఇదిలా ఉంటే సమంత గతంలో చేసిన కొన్ని కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. టాలీవుడ్ లో తనకు ఓ స్టార్ హీరో గురువు అని తెలిపింది సామ్. టాలీవుడ్ లో సమంత చాలా మంది స్టార్ హీరోల సరసన నటించింది. మహేష్ బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్ ఇలా చాలా మంది స్టార్ హీరోలతో నటించింది. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తోనూ సినిమా చేసింది సమంతఇదిలా ఉంటే సమంత గతంలో చేసిన కొన్ని కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. టాలీవుడ్ లో తనకు ఓ స్టార్ హీరో గురువు అని తెలిపింది సామ్. టాలీవుడ్ లో సమంత చాలా మంది స్టార్ హీరోల సరసన నటించింది. మహేష్ బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్ ఇలా చాలా మంది స్టార్ హీరోలతో నటించింది. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తోనూ సినిమా చేసింది సమంత.పవన్ కళ్యాణ్ తో అత్తారింటికి దారేది సినిమా చేసింది. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాలో పవన్ కు జోడీగా సామ్ నటించి మెప్పించింది. అలాగే గతంలో ఓ ఇంటర్వ్యూలో సమంత మాట్లాడుతూ.. ఈ చిత్రంలో పవన్ తో మంచి సాన్నిహిత్యం ఏర్పడిందని సమంత తెలిపింది. అలాగే షూటింగ్ సమయంలో తీసిన ఓ ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది.పవన్ కళ్యాణ్ తో అత్తారింటికి దారేది సినిమా చేసింది. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాలో పవన్ కు జోడీగా సామ్ నటించి మెప్పించింది. పవన్ నా గురువుగారు అని చెప్పింది. స్విట్జర్లాండ్ లో షూటింగ్ జరుగుతున్నప్పుడు సరదాగా తీసిన ఫోటో అది అని.. పవన్ కళ్యాణ్ నటుడు కాకపోయి ఉంటే నాకు గురువుగా ఉండమని కోరేదాన్ని అంటూ సమంత తెలిపింది. అలాగే ఆయన ఎవరినైనా తిట్టాలంటే కూడా చాలా మర్యాదగా తిట్టే వారని సమంత చెప్పుకొచ్చింది. ఇప్పుడు ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.ఆ ఫొటోలో సమంతను పవన్ ఆశీర్వదిస్తూ కనిపించారు. దీని గురించి సమంత మాట్లాడుతూ.. పవన్ నా గురువుగారు అని చెప్పింది. స్విట్జర్లాండ్ లో షూటింగ్ జరుగుతున్నప్పుడు సరదాగా తీసిన ఫోటో అది అని.. పవన్ కళ్యాణ్ నటుడు కాకపోయి ఉంటే నాకు గురువుగా ఉండమని కోరేదాన్ని అంటూ సమంత తెలిపింది. అలాగే ఆయన ఎవరినైనా తిట్టాలంటే కూడా చాలా మర్యాదగా తిట్టే వారని సమంత చెప్పుకొచ్చింది.ైరల్ గా మారాయి.ఆ ఫొటోలో సమంతను పవన్ ఆశీర్వదిస్తూ కనిపించారు. దీని గురించి సమంత మాట్లాడుతూ..






# ఎవరు గెలిచినా కాసుల వర్షమే

గత మూడు నెలలుగా బుల్లితెర ప్రేక్షకులను అమితంగా అలరిస్తోన్న బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 ఇప్పుడు తది అంకానికి చేరుకుంది. ఇప్పటివరకు ఎన్నో ట్విస్టులు, ఆసక్తికరమైన టాస్కులతో సాగిన ఈ షోకు మరో రెండు రోజుల్లో ఎండ్ కార్డ్ పడనుంది. ఆదివారం 9 (డిసెంబర్ 21) జరగనున్న బిగ్ బాస్ గ్రాండ్ ఫినాలేకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈసారి బిగ్ బాస్ టైటిల్ కోసం ఐదుగురు పోటీ పడనున్నారు. కళ్యాణ్, ఇమ్మాన్యుయేల్, డీమన్ పవన్‌గా పిలవబడే పవన్, సంజన గల్రానీ, తనుజ వీరిలో ఎవరు ఒకరు ఈసారి విజేతగా నిలవనున్నారు. పేరుకు ఐదుగురు ఉన్నా టైటిల్ రేసు తనూజ, కల్యాణ్ ల మధ్యనే ఉంది. వీరిలో ఎవరో ఒకరు ఈసారి బిగ్ బాస్ కప్పు అందుకోనున్నారు. కాగా ఈసారి కూడా బిగ్ బాస్ విన్నర్ నూ కాసుల వర్షం కురవనుంది. బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 ప్రైజ్ మనీ గురించి ఇప్పటికే హోస్ట్ నాగార్జున ఒక ప్రకటన ఇచ్చారు. ఈసారి కూడా విజేతలకు రూ.50 లక్షల ప్రైజ్ మనీ అందుతుందని క్లారిటీ ఇచ్చారు. దీంతో పాటు బిగ్ బాస్ హౌస్‌లో ఉన్న రోజులకు అనుగుణంగా కంటెస్టెంట్స్‌కు రెమ్యునరేషన్ కూడా ఉంటుంది. అంటే విన్నర్‌కు ఈ రెండు కలిపి భారీ మొత్తమే అందుతుందన్నమాట.బిగ్ బాస్ విజేతలకు ప్రైజ్ మనీ, రెమ్యునరేషన్ తో పాటు స్పాన్సర్స్ కంపెనీల నుంచి అదనపు బహుమతులు కూడా వస్తాయి. కారు, ప్లాట్, బంగారు ఆభరణాలు లాంటి వాటిని కానుకలుగా ఇస్తారు. గత సీజన్ల విజేతలకు కూడా ఇలాంటి స్పాన్సర్స్ బహుమతులు భారీగా అందాయి. కాబట్టి బిగ్ బాస్ టైటిల్ ఎవరు గెలిచానా వారిపై మాత్రం కనక వర్షం కురుస్తుందని చెప్పవచ్చు.52 ఏళ్ల వయసులో సిక్స్ ప్యాక్ బాడీతో టాలీవుడ్ హీరో.. ఫొటోస్ వైరల్కాగా బిగ్ బాస్ గ్రాండ్ ఫినాలేక సంబంధించి కంటెస్టెంట్లకు ఒక బంపరాఫర్ కూడా ఉంటుంది. గ్రాండ్ ఫినాలేకు ముందు బిగ్ బాస్ టైటిల్ వదులుకుని బయటకు వెళ్లే కంటెస్టెంట్కు భారీ మొత్తాన్ని ఆఫర్ చేస్తారు. ఇది కొన్ని సార్లు రూ.40 లక్షల వరకూ ఉంటుంది. అయితే కొందరు ఈ ఆఫర్‌ను తీసుకుంటారు, మరికొందరు బిగ్ బాస్ టైటిల్ కోసమే పోరాడతారు.

# భర్త మహాశయుడి సమస్య



రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. అషికా రంగనాథ్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం టీజర్‌ను విడుదల చేశారు.ఆద్యంతం హాస్యప్రధానంగా ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో టీజర్ ఆకట్టుకుంది. రవితేజ తన సమస్యని ఓ సైకాలజిస్ట్‌కు చెప్పుకోవడం, అతను ఇచ్చే సలహాలు, వాటి చుట్టూ పండే వినోదంతో టీజర్ సాగింది. వెన్నెల కిషోర్, మురళీధర్ గౌడ్, సత్య పాత్రలు వినోదాన్ని పంచాయి. రవితేజ తనదైన శైలి కామెడీతో మెప్పించారు. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, రచన–దర్శకత్వం: కిషోర్ తిరుమల.

# మట్టి మనుషుల కథతో దండోరా

గ్రామీణ నేపథ్యంలో సాగే సందేశాత్మక చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారన్న విషయం తెలిసిందే. తాజాగా అదే కోవలో తెలంగాణ సంస్కృతి, సామాజిక అంశాల కలబోతగా వస్తున్న చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో విడుదల చేస్తుండటం సినిమాపై మరింత అంచనాలను పెంచింది. విదేశాల్లో కూడా ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది. సుమారు 200కు పైగా థియేటర్లలో ప్రదర్శితం కాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఈ నెల 23నే అక్కడ ప్రీమియర్స్ పడనున్నాయి. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా వారం కూడా లేకపోవడంతో తాజాగా ట్రైలర్ విడుదల చేసింది చిత్రయూనిట్.గ్రామాల్లో ఇంకా కులం అడ్డుగోడలు తొలగిపోలేదని ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ప్రారంభంలోనే ఊరి బయట శవాన్ని మోసుకెళ్తున్న దృశ్యాలు, "మన చావు పుట్టుకలన్నీ ఈ ఊరి బయట రాసిండ్రా ఆ దేవుడు.." అనే డైలాగ్ ఈ సినిమాలో ఉన్న సామాజిక కోణాన్ని ఎత్తి చూపుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మానికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందుమాధవి, రాధ్య, అదితి భావరాజు వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. మార్క్ కె. రాబిన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తెలంగాణ మట్టి వాసనతో కూడిన కథలను ఇష్టపడే వారికి 'దండోరా' ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.




Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794